కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 05, జూలై 2025 16 పేజీలు

# ఆరు నెలలకోసారి మహిళలకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి




స్వయం సహాయక సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరాలి

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలో చేర్పించాలి

"శుక్రవారం సభ"లో కలెక్టర్ పమేలా సత్పతి

2వ పేజీలో...

# నిరీక్షణకు తెర



దశాబ్ద కాలంగా తెల్ల కార్డుల కోసం ఎదురుచూపులు

సూర్యాపేట జిల్లాలో కార్డుల పంపిణీకి శ్రీకారం

ఈనెల 14న కార్డులు పంపిణీ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

2వ పేజీలో...

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త**

దశాబ్ద కాలంగా తెల్ల రేషన్ కార్డులకై అర్హులంతా ఎదురు చూస్తున్నారు. పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పాలనలో రేషన్ కార్డులు అందక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వ పథకాలు పొందలేక నష్టపోయారు. అర్హత ఉండి కూడా రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు దరిచేరక చూస్తూ ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ పథకం పొందాలన్నా తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలోనే కార్డుల కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు చేసుకున్నారు.

















## విద్యార్థులు నాణ్యమైన ఆహారం అందజేయాలి

**పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలి ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు పీఎం పోషన్ తనిఖీ " పీఎం పోషన్ అమలు లో భాగంగా జిల్లా కేంద్రం నందు గల ప్రభుత్వ పురానిపేట ఉన్నత పాఠశాల యందు. శుక్రవారం రోజున పీఎం పోషణ్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేస్తూ పురానిపేట పాఠశాలను సందర్శించి.అనంతరం భోజనం నిర్వహణను, వంట సరుకుల నాణ్యతను, స్టోర్ రూమ్ లో గల బియ్యం నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులకు ఖచ్చితంగా ఆదేశానుసారం మెను ప్రకారంగా, శుభ్రమైన వాతావరణంలోనే విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించినారు. పాఠశాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు . పాఠశాల చుట్టూ తిరిగి పరిసరాల శుభ్రతను పరిశీలించార. చదువుతున్న ఎనిమిదో తరగతిలోని విద్యార్థులను సాంఘిక శాస్త్రంలోని మొదటి పాఠ్యాంశాన్ని గూర్చి పలు ప్రశ్నలు వేసి రీడింగ్, రైటింగ్ లాంటి అంశాలు నేర్పించాలని విద్యార్థులకు మొదట బేసిక్స్ నేర్పిన తర్వాతనే పాఠ్యాంశాన్ని ప్రారంభించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో కలిసి భోజన సమయానికి పదో తరగతి విద్యార్థులతో కూర్చొని భోజనం చేసి విద్యార్థులను భోజన తీరు పట్ల కొన్ని విషయాలను తెలుసుకొని ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఇన్చార్జి డిఈఓ సత్యనారాయణ, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మహేష్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు గడువు లోగా సీఎంఆర్ బకాయిలు చెల్లించాలి: జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :** రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ బకాయిలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు జిల్లా కలెక్టర్, జగిత్యాల అధ్యక్షతన జిల్లా సమీకృత కార్యాలయము లో శుక్రవారం యాసంగి 202324 మరియు 202425 సిజన్ కి సంబందించిన సీఎంఆర్ చెల్లింపులపై రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశము నిర్వహించినారు. జిల్లా కలెక్టర్ సమావేశములో మాట్లాడుతూ యాసంగి 2023 - 24 సిజన్ కి సంబందించిన సిఎంఆర్ చెల్లింపులు ప్రభుత్వము నిర్దేశించిన గడువు తేది.27.07.2025. కావున, రైస్ మిల్లర్స్ అందరు నిర్ణిత గడువులోగా సీఎంఆర్ బకాయిలు చెల్లించాలని, లేని ఎడల చట్ట పరమైన చర్యలు తిసుకోనబడునని హెచ్చరించినారు. శ్రీయుత అదనపు కలెక్టర్ సమావేశములో మాట్లాడుతూ ప్రభుత్వము నిర్దేశించిన గడువు తేది లోగా రైస్ మిల్లర్స్ సీఎంఆర్ బకాయిలు చెల్లించాలని, తదుపరి చెల్లింపుల పొడిగింపు ఉండదని అదేశించినారుతదుపరి దీనికి సంబంధించి పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజువారీ లక్ష్యం ప్రకారము వారి పరిధిలోని మిల్లుల నుండి సీఎంఆర్ డెలివరీలు చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అలానే ఎఫ్ సి ఐఅధికారులు సిఎంఆర్ గోడౌన్ లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చెయ్యాలని మరియు ఎస్డబ్ల్యుసి వారు గోడౌన్ నకు వచ్చు స్టాక్స్ దిగుమతి చేసుకొనుటకు సరిపడు హమలిలను సమకూర్చుకోవాలని అదేశించినారు. ఇట్టి సమావేశములో, జిల్లా పౌరసరఫరాల అధికారి, జగిత్యాల,జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ జగిత్యాల , పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది మరియు మిల్లర్లు పాల్గొన్నారు.




# నిరీక్షణకు తెర

## దశాబ్ద కాలంగా తెల్ల కార్డుల కోసం ఎదురుచూపులు

## సూర్యాపేట జిల్లాలో కార్డుల పంపిణీకి శ్రీకారం

## ఈనెల 14న కార్డులు పంపిణీ చేయనున్న సీఎం

## ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త**

దశాబ్ద కాలంగా తెల్ల రేషన్ కార్డులకై అర్హులంతా ఎదురుచూస్తున్నారు. పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పాలనలో రేషన్ కార్డులు అందక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వ పథకాలు పొందలేక నష్టపోయారు. అర్హత ఉండి కూడా రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు దరిచేరక చూస్తూ ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ పథకం పొందాలన్నా తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలోనే కార్డుల కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి దరఖాస్తులను స్వీకరించింది. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం లో జరిగే కార్యక్రమంలో తెల్ల రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మార్చి 30 న ఉగాది పర్వదినం రోజున హుజూర్నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన రేషన్ కార్డులకు జిల్లాస్థాయిలో జరిగే ప్రజావాణిలో కూడా ఎంతోమంది దరఖాస్తులు చేసుకున్నారు. కార్డుల మంజూరు తో పాటు పిల్లల పేర్లను కార్డుల్లో చేర్చేందుకు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజా పాలనలో, మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను విచారణ చేశారు. అర్హులను గుర్తించారు. రెవెన్యూ సిబ్బంది ఇతర స్థాయిలో పరిశీలన చేసి అర్హుల జాబితాలను సిద్ధం చేశారు. అర్హుల వివరాలను మండల స్థాయిలో తహసిల్దార్ లాగిన్ లో ఆమోదం కాగానే జిల్లా పౌరసరఫరాల అధికారి లాగిన్ కు చేరుతుంది. జిల్లా కలెక్టర్ల ఆమోదంతో కార్డులు మంజూరు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో ఇప్పటికీ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లో చేసుకుంటున్నారు. ఆ తర్వాత దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయాల్లో అందజేస్తున్నారు. 10 సంవత్సరాల నుండి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో కొత్తగా వివాహము చేసుకున్న వారు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుండి రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. అంతకుముందు తల్లిదండ్రుల రేషన్ కార్డుల్లో పేర్లు ఉంటే వాటిని తొలగించుకొని కొత్తగా కార్డుల మంజూరుకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో అర్హులకు రేషన్ కార్డులు అందుతాయి. పేదలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వము తాజాగా రాష్ట్రవ్యాప్తంగా 4,76,852 దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలో11,30,001 మంది పేదలకు ప్రయోజనం కలగనుంది. రాష్ట్రంలో ఎంతోమందికి ప్రయోజనము కలగనున్న నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత జిల్లా అయిన సూర్యాపేట జిల్లాలో ఈనెల 14న తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం రోజున వెయ్యి మంది వరకు రేషన్ కార్డులను పత్రాల రూపంలో అందజేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆ తర్వాత అన్ని నియోజకవర్గాలలో మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలందరికీ లబ్ధి జరిగేలా కార్డులను అందజేయనున్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కావడంతో రేషన్ కార్డులకు మరింత డిమాండ్ పెరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరూ తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నారు. బయట షాపుల్లో అధిక ధరలు చెల్లించి సన్న బియ్యం కొనలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వమే సన్నబియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా అందజేస్తుండడంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది. మంజూరైన రేషన్ కార్డు లలో కొత్త సభ్యుల పేర్లు జోడించడంతో లబ్ధి జరగనుంది. ప్రజల నుండి వచ్చిన ప్రకాస్తులను పౌరసరఫరాల శాఖ దశలవారీగా పరిశీలిస్తూ ఆమోదిస్తుంది. కలెక్టర్లు ఆ తర్వాత పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆమోదించిన దరఖాస్తులను డైనమిక్ కీ రిజిస్టర్ లో నమోదు చేశాక అందులోని సభ్యులు రేషన్ పథకంలో లబ్ధి పొందుతారు. ఈనెల 14న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి ప్రయోజనం కలగనుంది. దశాబ్ద కాలం తర్వాత తెల్ల రేషన్ కార్డులు అర్హులకు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. దీంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.




## ఆరు నెలలకోసారి మహిళలకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

**స్వయం సహాయక సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరాలి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలో చేర్పించాలి "శుక్రవారం సభ"లో కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

ప్రతి మహిళ ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య మహిళ కార్యక్రమం లో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట రైతు వేదికలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని,ఖర్చు పెట్టి బయట కొనద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలకు సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి సిజేరియన్ చేయించుకోవద్దని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగిన వారు తోటి మహిళలకు అక్కడ ఉన్న సౌకర్యాల గురించి వివరించాలని సూచించారు. శుక్రవారం సభకు ముందు చాలామంది గర్భిణీలకు హిమోగ్లోబిన్ పరీక్ష గురించి కూడా తెలియదన్నారు. ప్రస్తుతం గర్భిణీలు తాము ఏ పరీక్ష చేయించుకోవాలో ఏ ఆహారం తీసుకోవాలో శుక్రవారం సభలో తెలుసుకుంటున్నారని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు చదువుకోవాల్సిన అవసరం ఉందని, చదువు మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ స్కూల్లో చేరి పదవ తరగతి ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు. రేణికుంట గ్రామస్తులంతా తమ పిల్లలను అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. శుక్రవారం సభ ప్రారంభించి ఏడాది పూర్తి స్పృహతో చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. పోషకాహారం స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల సందర్శన: రేణికుంట లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ రెండవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మమేకమయ్యారు. వారితో ముచ్చటిస్తూ ఇంగ్లీషు పాఠాలను చదివించారు. చదవడంలో మెళకువలను నేర్పిస్తూ వారితో పాటు పాఠం చదివారు. ప్రాథమిక విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పూర్వ ప్రాథమిక విద్య జూలై నెల సిలబస్ ను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించి అవసరమైతే అంగన్వాడీ కేంద్రం సేవలకు వినియోగించుకోవాలని సూచించారు.



# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

### -జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూకొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం



తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత.బీసీ సంక్షేమ అధికారి జి సునీత , జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి రవి, పి డి డి ఆర్ డిప రఘువరన్ఇతర మరియు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంక్ స్థల పరిశీలన

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం వివిధ పథకాల అమలులో భాగంగా ఇందిరా మహిళా శక్తి కింద జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ లను ఏర్పాటుకు ఆదేశాలు జారీ అయిన సందర్భంగా శుక్రవారంనాడు జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామం లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా డి. ఆర్. డి. ఓ. రఘువరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాల అభివృద్ధి కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి కోసం చేస్తున్న పలు పథకాలల్లో భాగంగా జిల్లా లో జగిత్యాల జిల్లా మహిళా సమాఖ్య కి పెట్రోల్ బంక్ యూనిట్ మంజూరి అయిందని అందుకోసం సెర్ప్ సి. ఇ. ఓ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రూరల్ మండలం లో తహసీల్దార్ చల్ గల్ గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని చూపించడం జరిగిందని ఇట్టి పెట్రోల్ బంక్ ని పూర్తిగా మహిళలే నిర్వహించడం జరుగుతుందని అందుకోసం జిల్లా కేంద్రానికి కి అనుకోని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడం జరిగిందని శుక్రవారం రోజున సంబంధిత పెట్రోల్ బంక్ ప్రతినిధి సర్వే కొలతలు లొకేషన్ తదితర అంశాలను పరిశీలించడం జరిగిందని అన్నారుఈ పరిశీలనలో జిల్లా సెర్ప్ ఎపిడి పి. సునీత పెట్రోల్ కంపెనీ ప్రతినిధి హర్షవర్ధన్ డి. పి. యం. విజయ భారతి మండల ఎపియం వి. గంగాధర్ సి. సి. పి. గంగారాం తదితరులు ఉన్నారు.

## కోల్వాయి ఉన్నత పాఠశాలలో వివేకానంద వర్ధంతి

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు కొలిచాల సత్యరాజు మాట్లా డుతూ స్వామి వివేకానంద భారతదేశానికి దశాబ్దాలకు శతాబ్దాలకు సరిపోయేంత మేధో సంపత్తిని యువతకు అందజేశాడని ,స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని యువత మెలగాలని తెలియజేశారు. నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో ప్రత్యేకంగా నిలిపిన శక్తి వ్యక్తి స్వామి వివేకానంద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు సంఘనబట్ల సునీల్ కుమార్, కేశవేణి మోనిక, గంప కిరణ్ కుమార్,బోయిని చంద్రశేఖర్, వోడ్నాల రాజశేఖర్ మరియు విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు.

## విత్తన ఎరువులు పురుగు మందుల దుకాణదారులతో సమావేశమైన మండల వ్యవసాయ అధికారి బి.వినీల

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా మండలంలోని వివిధ ఎరువుల దుకాణాల యజమానులతో 2025 జూలై 4వ తేదీన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో గల ఎరువుల మోతాదు రైతుల యొక్క అవసర మోతాదు తెలుసుకున్నారూ అక్రమ నిలవలకి అమ్మకలకి పాటు పడకుండా పలు సూచనలు చేశారు దుకాణదారులు రైతులకు అమ్మనటువంటి విత్తనాలు ఎరువులు ఎలాంటి కల్తీలకు పాలు పడకుండా ఎమ్మార్పీ ధరలకు మించి విత్తనాలను ఎరువులను అమ్మ కూడదని ఎరువుల అమ్మకాలని తప్పనిసరిగా ఈ పాస్ లో నమోదు చేయాలన్నారు ప్రత్యామ్నాయ ద్రవరూప రసాయన ఎరువులు అయినా నానో డిఏపి నానో యూరియా వంటివి ఇసుకతో కలిపి వరిలో చల్లుకొనే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు పి ఎస్ బి వంటి జీవన ఎరువులను వాడటం వల్ల భూమిలోని మిగులు భాస్వర ఎరువుని మొక్కకు అందుబాటులో తీసుకురావచ్చు అని ఎంఓపికి ప్రత్యామ్నాయంగా సూపర్ పొటాష్ కూడా రైతులకు అందజేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి డి నాగరాజు దుకాణాల యజమానులు పాల్గొన్నారు

## మోటర్ సైకిల్‌ను ఢీకొట్టిన లారీ

### - వ్యక్తి దుర్మరణం

**ఓదెల ప్రభాత వార్త:**



ఓదెల మండలంలోని శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పో యాడు స్థానికులు అలాగే పోలీసుల సమాచారం మేరకు రూపు నారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజేందర్ యాదవ్ (38) తన బైక్‌పై ఓదెల నుండి పెగడపల్లి వైపుకు వెళ్తుండగా,అదే మార్గంలో వెళ్తున్న సిమెంట్ లారీ రాజేందర్ మోటార్ సైకిల్ ను వెనుక బలంగా ఢీకొట్టగా రాజేందర్ అదుపుతప్పి కింద పడిపోగా తీవ్ర గాయాలై ఘటన స్థలంలోని మృతి చెందాడు.రాజేందర్ కావేరి సీడ్ సంస్థలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య శిరీష, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతని మరణం గ్రామంలో విషాదాన్ని నింపింది.,కుటుంబ సభ్యుల రోదనలు అందరినీ కలచివేశాయి. మృతుడి భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.




## ఇసుక లారీ,ట్రాక్టర్ పట్టివేత

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ,ట్రాక్టర్‌ను శుక్రవారం వేర్వేరుగా పట్టుకుని జరిమానా విధించినట్లు మెటుపల్లి తహ సీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.కలెక్టర్ ఆదే శాల మేరకు ఇసుక లోడుతో వెళుతున్న లారీని బండ లింగాపూర్ వద్ద, ట్రాక్టర్ ను వెల్లుల్ల వద్ద పట్టుకుని,లారీకి రూ. లక్ష,ట్రాక్టర్ కు రూ.50 వేలు జరిమానా విధించి, డిపోకు తరలించినట్లు తెలిపారు.తహసీల్దార్ వెంట ఆర్ఐ ఉమేష్,తహసీల్దార్ కార్యాలయం సి బ్బంది ఉన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:**

మండలములోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన వివాహిత ఎగుర్ల ఐశ్వర్య (22) పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు.మృతురాలు అప్పుల బాధతో జీవితం మీద విరక్తి చెంది ఈ నెల 2 న పురుగుల మందు సేవించిగా రోజున తన ఇంటిలో గడ్డి మందు సేవించిగా చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది.మృతురాలికి 17 నెలల బాబు ఉన్నాడు. మృతురాలి తండ్రి పోశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

## మనస్థాపానికి గుర్రై గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన తాటి పెల్లి నిత్య తండ్రి పేరు తిరుపతి 21 సంవత్సరాలు రిషి ఉమెన్స్ కాలేజీ లో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతూ కెపిహెచ్బి కాలనీలోని బిఎస్ఆర్ పీజీ హాస్టల్లో ఉంటుంది హాస్టల్లో కాలేజీలో తన తోటి స్నేహితురాలు అయిన వైష్ణవి సంజన అను ఇద్దరు అమ్మాయిలు చదువుల విషయంలో వెనుకబడి ఉన్నదని నిత్య ను అందరి ముందు అవమానించడంతో మన స్థాపానికి గురి అయిన నిత్య హైదరాబాద్ నుండి జాబితా పూర్ గ్రామంలోని తన ఇంటికి వచ్చి తేదీ 2025 జూలై 2వ తేదీన గడ్డి మందు త్రాగడంతో నిత్యను జగిత్యాలలోని శ్రద్ధ హాస్పిటల్ లో చేర్పించగా మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని మెడికవర్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లి చికిత్స అందిస్తుండగా శుక్రవారం ఉదయం 9 గంటల 31 నిమిషాలకు చికిత్స పొందుతూ మృతి చెందింది తండ్రి కాటి పెల్లి తిరుపతి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని సంగెం రోడ్డు లోని వ్యవసాయ భూమి వద్ద నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా, అట్టి పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీస్ లు, కోరుట్ల పోలీసుల ఆధ్వర్యంలో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.7వేల 210నగదు, రెండు సెల్ ఫోన్లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేపట్టారు.

## బైక్‌ను దొంగలించడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని ఐతుపల్లి గ్రామానికి చెందిన పలుమారు విజయ్ తన యొక్క యూనికార్న్ బైక్ ను ఇంటి ముందు పార్క్ చేసి ఉండగా గురువారం రాత్రి మద్దులపల్లి గ్రామానికి చెందిన తోడేటి మధు, కంబాల రమేష్, తోడేటి రాకేష్ లు మోటార్ సైకిల్ ను దొంగలించడానికి ప్రయత్నించారని ముగ్గురి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పలుమార్ విజయ్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు .

## ఎల్బీ స్టేడియం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, ప్రభాతవార్త**



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరైన బహిరంగ సభకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ఈ బహిరంగ సభలో పాల్గొన్న సందర్భంగా జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి పటిష్టం చేయాలనే ఉద్దేశంతోఈసమావేశం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం లోని వివిధ గ్రామాల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇతర వివిధ హోదాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో శుక్రవారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యం లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసు కున్నారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, జిందం లక్ష్మీనారాయణ, ఎంబేరి నాగభూషణం, సంగ లింగం, ఆర్ భూమయ్య, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, వాసిద్, పసుల కృష్ణ ప్రసాద్, ఎంబేరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, లక్ష్మణ్, తెడ్డు విజయ్, రాజు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా అన్నదానం...కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్ల ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఆయన పై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజశేఖర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ గారి ఆదేశాల మేరకు తొంబరావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా మీసాల రాజమ్మ కు రూ. 60వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పేదల పాలిట వరమన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం రాజేందర్ రెడ్డితో పాటు మాజీ సర్పంచులు దుబాక రాజాం, భూమయ్య, పాల్గొన్నారు.

## మన్నెగూడెం హై స్కూల్లో వ్యాసరచన పోటీలు

**భీమారం, ప్రభాతవార్త**



ఐక్యరాజ్య సమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరముగా ప్రకటించిన సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి" వల్లంపల్లి వారి ఆధ్వర్యంలో భీమారం మండలంలోని మన్నెగూడెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు దేశ అభివృద్ధిలో సహకార సంస్థల పాత్ర, ప్రాధాన్యత అంశంపై పాఠశాల విద్యార్థుల కోసం విద్యా ప్రోత్సాహ కార్యక్రమం జగిత్యాల జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించారు. మన్నెగూడెం హై స్కూల్లోని విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.. అసిస్టెంట్ రిజిస్టర్ సి.హెచ్ మల్లేశం, మన్నెగూడెం హై స్కూల్ హెడ్మాస్టర్, మండల విద్యాధికారి వై. మధుసూదన్ రెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు గోపిడి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయుల సమక్షంలో గెలుపొందిన పిల్లలకు మెమోంటోల ప్రోత్సాహం, ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ, లక్ష్మి నారాయణ, బాలకిషన్, శశాంక్, రాజశేఖర్, చంద్రశేఖర్, సంఘ కార్యదర్శి తొర్తి గోపి, సంఘ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త**

విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, బంగారు భవిషత్తు పాడు చేసుకోవద్దని పిన్సిపాల్ రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు డ్రగ్స్ నివారణ, వాటి వాడకం వల్ల



కలిగి నష్టాల గురించి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారి ఆధ్వర్యంలో జులై 1,2 తేదీలలో బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి స్టూడెంట్స్ కౌన్సిలర్ కు ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగింది. ప్రతి కళాశాల నుండి ఒక లెక్చరర్ అటెండ్ కావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ ట్రైనింగ్ లో భాగంగా ప్రతి కళాశాలలో స్టూడెంట్ కౌన్సిలర్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఈ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని పిల్లలకు ఏర్పాటు చేశారు. యువత చెడు దారిన పడకుండా డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారి యొక్క ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా తయారు చేయాలని ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రభుత్వ జూనియర్ కళాశాల మేడిపల్లి ప్రిన్సిపల్ దీని పర్యవసనాలు, దీని వల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది. ఈ కళాశాలలో స్టూడెంట్ కౌన్సిలర్ అనీష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 2రోజుల ట్రైనింగ్ లో వారికి తెలిపిన విషయాలను, మత్తు పదార్థాలు వాడినా అమ్మిన కొనుగోలు చేసిన వాటి మొక్క చోటు నుంచి ఇంకో చోటికి సరఫరా చేసిన ఒక సంవత్సరం నుంచి దాదాపు పది సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ సాయి కృష్ణ రాంబాబు, రాజు, జ్ఞానేశ్వర్ ప్రసాద్, నాగేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సభకు కాంగ్రెస్ నాయకులు

**భీమారం, ప్రభాతవార్త**

ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం రోజు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో హైదరాబాద్ లోని ఏఐసీసీ అద్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభకు తరలి వెళ్లారు. ఈ సభకు మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు వెళ్లారు.






## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవిందారం పాఠశాల విద్యార్థుల ఎంపిక

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలం గోవిందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కి చెందిన బి. అవంతిక, బి. అభినయ్ జగిత్యాల జిల్లా స్థాయి స్వామి వివేకానంద స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు అథ్లెటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి కి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆస్ఫాక్ హుస్సేన్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు. ఎంపికైన విద్యార్థులు జులై 6 న హన్మకొండ జే న్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. భీమారం మండల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందని భీమారం మండల ఎంఈఓ వై. మధుసూదన్ రెడ్డి అన్నారు.

## జూనియర్ అథ్లెటిక్స్ కు కేపీస్ విద్యార్థుల ఎంపిక

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త :**



తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించబోయే సబ్జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు నేమూరి నిత్యశ్రీ బ్రాడ్ జంప్లో, అల్లె హేమ 60మీటర్ల పరుగులో జిల్లా స్థాయిలో ఎంపిక అయ్యారని కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల లోని ప్రతిభను వెలికి తీసివారిని మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు శంకర్, వనిత అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, ప్రతిభకు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

కోరుట్ల మండలంలోనివెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను ఎంపీడీఓ ఓదెల రామకృష్ణ పరిశీలించి లబ్దిదారులను త్వరగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ఎంపీడీఓ పలువురి ఇండ్లను సందర్శించి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతీ ఒక్కరు విధిగా పరిశుభ్రత పాటించాలని సూచించారు. పరిసరాల శుభ్రత పాటించని వారికి రూ. 5వందలు జరిమానా విధించాలని పంచాయతీ కార్యదర్శి నరేష్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి వాటిని సంరక్షించాలి

**-వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి**
**-కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్ర వారం నాడు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఏక్ పెడ్ మా కే నామ్ ' ( మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో కలెక్టర్ ప్రారంభించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని సహకార సంఘాల పరిధిలో శుక్రవారం నాడు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జగిత్యాల పాక్స్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షి ంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ భాగస్వామ్యం కావడం ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి .హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒకే రోజు 2500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సహకార సంఘాల పరిధి లోని అన్ని కార్యాలయాలు, గోదాముల పరిధి లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొక్కల సంరక్షణ ను జియో ట్యాగింగ్ ద్వారా పరి వేక్షి స్తామన్నారు.

**వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి:**

కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల: వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్ర వారం నాడు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఏక్ పెడ్ మా కే నామ్ ' ( మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో కలెక్టర్ ప్రారంభించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని సహకార సంఘాల పరిధిలో శుక్రవారం నాడు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జగిత్యాల పాక్స్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షి ంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ భాగస్వామ్యం కావడం ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి .హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒకే రోజు 2500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సహకార సంఘాల పరిధి లోని అన్ని కార్యాలయాలు, గోదాముల పరిధి లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొక్కల సంరక్షణ ను జియో ట్యాగింగ్ ద్వారా పరి వేక్షి స్తామన్నారు. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్,ప్యాక్ జగిత్యాల అధ్యక్షుడు పత్తి మహిపాల్ రెడ్డి, కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు సహకార శాఖ అధికారులు సాయి కుమార్, సుజాత జగిత్యాల పీఏసీఎస్ కార్యదర్శి వేణు జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



## స్వామి వివేకానంద బోధనలు అందరికి ఆదర్శం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



స్వామి వివేకానంద బోధనలు అందరికి ఆదర్శం అని డైలీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల వెంకన్న అన్నారు.శుక్రవారం జగిత్యాల పట్టణం లోని స్వామి వివేకానంద మిని స్టేడియం లో వివేకానంద వర్ధంతి సందర్భంగా వాకర్స్ సభ్యులు స్టేడియం లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వెంకన్న మాట్లాడుతూ వివేకానందుడి జీవితం, తత్వం, మరియు అయన కృషిని గుర్తు చేసుకోవడం తో పాటు, యువతలో ఆత్మవిశ్వాసం, సామజిక బాధ్యత దేశాభివృద్ధి పట్ల అవగాహన కల్పించడానికి కృషి చేసారని అన్నారు.. ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి లచ్చయ్య, సహాయకార్యదర్శి మహేందర్ రావు రావు, కోశాధికారి ఆనంతుల విఠలయ్య , మరియు డైరెక్టర్లు, వాకర్స్ సభ్యులు సంత గౌతమ్ రెడ్డి,సిపెల్లి రవీందర్, గంప ప్రసాద్, బాల శేఖర్, యాళ్ల భాస్కర్ రెడ్డి,లక్షి ్మ రెడ్డి, కాశి రావు, నాగభూషణం, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సర సంబరాలు

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని బీర్ పూర్ పాక్స్ సంఘ ఆధ్వర్యంలో జిల్లా సహకార అధికారి శ్రీ.మనోజ్ కుమార్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సంఘం పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్టు సీఈఓ తిరుపతి తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సంఘం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ఆవరణంలో మొక్కలు నాటడం,సంఘంలో రైతులను ఉద్దేశించి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. బీర్ పూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో విద్యార్థులకు సహకార విధానాలపై అవగాహన సదస్సు కల్పించి బీర్ పూర్ సంఘం తరుపున విద్యార్థులకు చిరు జ్ఞాపికను ( జామెంట్రీ బాక్స్) 10 తరగతి 85 మందికి అందించడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులు గా కోపరేటివ్ డిపార్ట్మెంట్ / అడాప్షన్ ఆఫీసర్ స్వప్న, జెడ్ పిహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపా ధ్యాయులు నరసింహ మూర్తి ,సంఘ పాలకవర్గ సభ్యులు మందాటి సాగర్ ఉరడి కొమురెల్లి, వంగపల్లి కృష్ణారావు చిగురు రాములు , మరియు సంఘం సభ్యులు రైతులు బీర్ పూర్ / కొల్వాయి కార్యదర్శి మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల ఎస్సై చిరంజీవి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కోరుట్ల ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి శుక్రవారం జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించి జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్య జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఎస్పీ అశోక్ కుమార్ పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా,ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని తెలిపారు. ఆయన ప్రజాసేవా నిబద్ధత, పరిపాలనలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ సిబ్బంది ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్షి ్మ సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం ఆషాడ మాసం, కృష్ణ పక్షం, నవమి పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకు మార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. తదనంతరం ఆషాడ మాసం పురస్కరించుకొని గోరింటాకు సంబరాలు జరపడం జరిగినది..ఈ నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, చిలుకముక్కు విష్ణు ఆచార్య, మహిళా సమితి సభ్యులు లత, జయశ్రీ, లత, శ్రీనిజ, సరిత, లక్షి ్మ, శ్రీలత, ప్రసన్న, రజిత, శైలజ, వాణి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## వారాహి నవరాత్రి ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త;

జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్ లోని అద్వైత శ్రీ చక్రపీఠం శ్రీపాద లక్షీ ్మ నరసింహా శాస్త్రి ఆధ్వర్యంలో వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిన్న శ్రీ చక్ర పీఠానికి కుంకుమార్చన, ఒకవైపు, మరోవైపు మా తలచే సౌందర్య హరి కుంకుమ పూజ, కార్యక్రమం ఘనంగా జరిగింది.అనంతరం పంచకుండాత్మక సౌందర్య ల హరి హోమం జరిగింది. అద్వైత ద్విచక్ర పీఠం నిర్వాహకులు శ్రీపాద లక్షీ ్మ నరసింహ శాస్త్రి ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు ఈనాటి కార్యక్రమంలో శ్రీపాద లక్షీ ్మ నరసింహా శాస్త్రి, అర్చక బృందం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, డాక్టర్ నాగేంద్ర శర్మ, కన పర్తి అనిల్ శర్మ, మాతలు భక్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ అంతరాయాల పట్ల స్పందించకపోతే చర్యలు తప్పవు

◆ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రస్తుత వర్షా కాలంలో బ్రేక్ డౌన్,తదితర సందర్భాల్లో విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సత్వరం స్పందించాలని,విద్యుత్ పునరుద్ధరణ సకాలంలో చేయకపోతే కఠినమైన శాఖాపరమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లాఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం పేర్కొన్నారు. మెటుపల్లి విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఈ సుదర్శనం పాల్గొని మాట్లాడుతూ..విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా,కొత్త కనెక్షన్లు పౌర సేవా పత్రం అనుసరించి వేగంగా విడుదల చేయడం ప్రధాన అంశాలని,తదనుగుణంగా పురాతన విద్యుత్ లైన్లు,సబ్ స్టేషన్ లలో లోపాలు సరిదిద్ది,నెట్వర్క్ ను ఆధునీకరించాలని సూచించారు. అలాగే శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ వ్యవస్థ ను బలోపేతం చేయాలని,నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి నడుం బిగించాలని అన్నారు.కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల ను మార్చే ప్రక్రియలో సిబ్బంది విధిగా ఉండాలని,రైతులను అట్టి పనులకు పురమాయించి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని అన్నారు.గత నెలరోజుల్లో మెటుపల్లి డివిజన్ లో సంభవించిన విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకూడదని, అందుకు సిబ్బంది అన్ని ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని ఆదేశించారు.ప్రతీ రోజు ఉదయం 8 గంటల్లోగా ఏఈలు తమ కార్య క్షేత్రంలో మొత్తం సిబ్బందిని ఒకచోట సమావేశపరిచి రక్షణ సామగ్రి వాడకంపై అవగాహన కల్పించి విలువైన తమప్రాణాలు, ప్రజలు,పశువుల ప్రాణాల రక్షణకు ప్రతిజ్ఞ చేయాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో మెటుపల్లి డీఈ మధుసూదన్,డిఈ టెక్నికల్ గంగారం,ఏడీఈలు మనోహర్, రఘుపతి,ఏఈ లు రవి,ప్రదీప్, శివకుమార్,అజయ్,ఏఏఓ భూమయ్య,సబ్ ఇంజనీర్లు,తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 79 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మార్కెట్ కమిటీ అధ్యక్షులు చైర్మన్ కూన గోవర్ధన్, ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్, తులా ఉమా రాజేందర్, కురుమ సంఘ పట్టణ అధ్యక్షులు కోట రమేష్, కురుమ సంఘం సభ్యులు పూలమాలవేసి ఘనంగా వర్ధంతి జరిపారు.అనంతరం వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని అందువలన పిల్లలకు ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని. అలాగే ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహము ఏర్పాటు చేయాలని అలాగే దొడ్డు కొమురయ్య పేరు తెలంగాణలో ఒక యూనివర్సిటీకి పెట్టాలని సంఘ అధ్యక్షులు రమేష్ పేర్కొన్నారు. ఆయన వర్ధంతి ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు.



కురుము ఆధ్వర్యంలో చేయడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో కురుమ సంఘ అధ్యక్షులు కోట రమేష్ ,సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న,కోరే గంగాధర్, కోట మహేష్, కోట సురేష్, మల్లేష్, కోరే రమేష్, నాయకులు జెట్టి లింగం, ఎర్రోళ్ల హనుమాన్లు,ఇల్లెందుల శ్రీనివాస్. మగ్గిడి వెంకట నర్సయ్య .యమ రాజయ్య. కుతుబుద్దీన్. కోట శ్రీనివాస్, కోరే రమేష్ , కోట చిన్న నర్సింలు, కోట శివయ్య, కోట కుమార్, గడ్డం చిన్న మల్లేష్, ఎల్లయ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం కొత్త దాంమరాజ్ పల్లి గ్రామానికి చెందిన బద్దం నర్సారెడ్డి ఎక్స్ ఎంపీపీ , మెందు గంగారెడ్డి ఎక్స్ ఎంపిటిసి, ఎగరపు లింబాద్రి, వార్డు మెంబర్ శుక్రవారం ఈరోజు వీరు హైదరాబాద్ నగరంలో నర్సింగరావు నివాసంలో కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగ్ రావు కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది మేము కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అభివృద్ధి పనుల మీద ఆకర్షితులైనము నర్సింగరావు కృష్ణారావు ఎలల జలపతి రెడ్డి గారు నల్ల రాజన్న , జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహి పాల్ రెడ్డి, సోమయ్య పుంద్ర శ్రీనివాస్ రెడ్డి తో కలసి కాంగ్రెస్ పార్టీలో భాగస్వామ్లమై అభివృద్ధిపై మేముకలసి చేస్తామని చెప్పారు.

# ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గవర్నర్‌గా సేవలందించిన కీర్తిశేషులు శ్రీ కొణిజేటి రోశయ్య జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణం లోని వాసవి గార్డెన్లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంతరం రోశయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు అయన చేసిన సేవలను కొని యాడారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మీ రవికుమార్ కోశాధికారి దొంతుల లక్ష్మీ మ్నారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ వాసవి దేవాలయం అధ్యక్షుడు చాద సురేష్విద్యా కమిటి అధ్యశులు పడిగల శ్రీనివాస్ సంస్కృత కమిటీ అధ్యక్షులు చింత లవ కుమార్ వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి అధ్యక్షులు కొండూరి రాజేష్ పి ఆర్ ఓ పడిగెల శివకుమార్ చిట్టిమిల్లి శ్రీనివాస్ రాగళ్ళ సాయిరాం కటకం నరేష్ నరేంద్రుల రవికుమార్ పాల్గొన్నారు

# మండలంలో యూరియా కొరత లేదు

**వ్యవసాయ అధికారి రాజ్ కుమార్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలం లో యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 800మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచగా రైతులు పూర్తిగా కొనుగోలు చేయడం జరిగిందాని, ఇది గత సంవత్సరం జూన్ 30 వరకు కొనుగోలు చేసినదాని కంటే 150 టన్నులు అధికంగా కొనుగోలు చేశారని అన్నారు. సోషల్ మీడియా కానీ ఇతర ప్రసార మధ్యమాలలో వస్తున్న వదంతులని నమ్మి ప్రస్తుత అవసరానికి కాకుండా సీజన్ కి కావలసిన యూరియా మొత్తాన్ని ఒకేసారి కొనుగోలు చేస్తున్నారు.ఇలాంటి వార్తలని నమ్ముకుండా తమకి అవసరమున్న వరకే యూరియా తీసుకోవాలని కోరారు. రైతులకి సరిపడా యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రెండు రోజుల్లో మండలానికి 160 టన్నులు యూరియా



వస్తుందని తెలిపారు.

మెట్‌పల్లి వార్త

# ప్రతి ఇంట్లో మొక్కలు పెంచాలి

**⊙మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మొక్కలతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని,అందుకే ప్రతి ఇంట్లో మొక్కలు పెంచాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందుల్ భాగంగా మున్సిపాలిటీ పరిధిలో నేషనల్ హైవే పైన పూల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.అలాగే చెట్లను నాటి వాటిని సంరక్షి ంపజేయాలనే కార్యక్రమం ద్వారా పట్టణంలోని 22వ వార్డ్ లో, నేషనల్ హైవే లో పూల మొక్కలు,వివిధ రకాల మొక్కలను నాటడం జరిగిందని కమిషనర్ మోహన్ తెలిపారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఇంటి లోపల 6 మొక్కలు నాటాలని,మున్సిపల్ కార్యాలయం ద్వారా మొక్కలు ఇవ్వడం జరుగు తుందని,మొక్కలను నాటి వాటిని సంరక్షి ంచాలని తెలిపారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,ఎండి నిజాం,అశోక్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జువ్వాడి జన్మదిన వేడుకలు

**ఉచిత కంటి వైద్య పరీక్షలు,పండ్లు పంపిణీ.**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అలాగే జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీడీసీ మాజీ అధ్యక్షుడు సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ ఆకుల లింగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్,మండల అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,తిపిరెడ్డి అంజిరెడ్డి,మాజీ ఎంపీపీ పాలెపు నీల,నాయకులు ఎర్రోళ్ళ హన్మాండ్లు యాదవ్,యామ రాజయ్య, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి,చిలివేరి విజయ్ గౌడ్,జంగ స్వామి,గూడూరి తిరుపతి,పల్లి శేఖర్,ఎండి రైసోద్దీన్,ఆదుర్తి హరిత,అజ్నీ,వంశీధర్,తదితరులు పాల్గొన్నారు. బిజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకల్లో భాగంగా..పట్టణంలోని సాయి శ్రీనివాస ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బిజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు100 మందికి పైగా పరీక్షించి, ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కంటి వైద్యులు శ్రీనివాస్,వెంకట సాయి,అవుట్ల లక్ష్మణ్,వంశీ, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వార్త



## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించు కొని రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిర్ణీత స్థలంలో ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. విడతల వారిగా మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు అధికారులు సహకరించాలని సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో జరుగుతున్న జాప్యం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. చెక్



డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలిగంభీరావుపేట మండలం గోరంటాలలో లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి సర్వే చేయాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ శేషాద్రి, ఎంపీడీవో అనముల రాజేందర్, ఏపీవో అరుణ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల హామీలను నెరవేర్చాలి

*ముస్తాబాద్,ప్రభాతవార్త:*

బిజెపి ప్రభుత్వం తీసుకో వస్తున్న కార్మిక వ్యతిరేక చట్ట కు వ్యతిరేకంగా,జూలై 9,న జరిగే జాతీయ సమ్మె లో తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులు, ప్యాకర్లు, బట్టి, చటన్ నెలసరి ఉద్యోగులు టేకేదార్లు తదితరులు జూలై,9,న బీడీ పరిశ్రమ బంద్ పాటించాలని, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కమిటీ , ముస్తాబాద్ దేశాయి మెనేజర్ లంగర్ కంపెనీ మేనేజర్ ఠాకూర్ సాదేకర్ కంపెనీ మేనేజర్ తెలిపారు,అంతరం,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,రాష్ట్ర అధ్యక్షులు యస్,సిద్దిరాములు మాట్లాడుతూ బీడీ పరిశ్రమ పై,ఆంక్షలు ఎత్తి వేయాలని,బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అందరికి,కేంద్ర ప్రభుత్వం,10,వేల, జీవన భృతి ఇవ్వాలని,రిటైడ్ అయిన బీడి కార్మికులకు 9000,రూ,పెన్షన్ ఇవ్వాలని, నాలుగు కోడ్లను రద్దు చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత



ఎన్నికల సందర్భంగా బీడీ కార్మికులకు ఇచ్చి హామీ ప్రకారం 2014 ఫిబ్రవరి 28,కటాప్ తధిని,తోలగించి ఎలాంటీ షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి, 4016,రూ,ల,జీవన భృతి ఇవ్వాలని కోరారు, తదితర డిమాండ్ల సాదనకై జూలై,9,న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని కార్మిక వర్గం కు,పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగారపు ఎల్లయ్య, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ముద్రకొల ఆంజనేయులు,బీడీ టికెధర్ శ్రీనివాస్,రగయ్య,శ్రీనివాస్,కిషన్,బీడీ ఫ్యాకర్లు దేవరాజు,శ్రీనివాస్ కిషన్, బుమయ్య శంకర్ రాజేశ్వరి, బాలక్ష్మి ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బెటాలియన్ లో కొణిజేటి రోశయ్య జయంతి వేడకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార*

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ బెటాలియంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సదర్భంగా కమాండేంట్ మాట్లాడుతూ రోశయ్య ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో వివిధ హోదాలలో సేవలను అందించారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘ కాలం పాటు ఆర్థిక మంత్రిగా పనిచేసిన రోశయ్య మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇందులో చివరి ఏడు సార్లు వరుసగా ప్రవేశపెట్టడం విశేషం. బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనపాటిగా పేరుందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



మంత్రిమండలిలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవమున్న రోశయ్య 2009 సెప్టెంబర్ 3 నుండి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యత నిర్వహించారు. ఆ తరువాత తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్ర గవర్నరు గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జగదీశ్వరరావు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*



తెలంగాణ భగత్ సింగ్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ అన్నారు . రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డికొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా సుభాష్ నగర్ లో సిపిఐ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ తెలంగాణ పోరాటానికి భూమి భుక్తి విముక్తి పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వువ్వెత్తిన ఎగిసిందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేక వేల మంది అమరులయ్యారని అన్నారు . వేలాది ఎకరాల భూములు పేదలకు పంచపడ్డాయని అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాషాయ బిజెపి పార్టీ ఎర్రజెండా పార్టీల ఆధ్వర్యంలో పోరాట సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కే ప్రయత్నాలు చేస్తుందని దానిలో భాగంగానే 40 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా కార్మికులకు ఇప్పటివరకు ఉన్న కొద్దిపాటి హక్కులను కూడా కాలరాసి బడా పెట్టుబడిదారులకు కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే పనిలో ఉందని ఈ క్రమంలోనే జూలై 9 వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని దీని ద్వారానే మనమందరం కూడా దొడ్డి కోమరయ్యకు ఇచ్చే ఘన నివాళి అవుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో కడారి రాములు ఎలిగేటి రాజశేఖర్ రాజమల్లు దేవన్న పండుగ పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ మండల సమాఖ్య సేవలు భేష్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



ఇల్లంతకుంట మండలము ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు భేష్ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఈ మండల సమాఖ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డుకు ఎంపిక కాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య బ్యాంకు రుణాల అందజేత, రికవరీ, క్రమం తప్పకుండా సమావేశాల నిర్వహణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పై జిల్లా కలెక్టర్ అభినందించారు.

నిరంతర ఆదాయానికి గ్యాస్ ఏజెన్సీ మంజూరు...ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్యకు నిరంతరం ఆదాయం వచ్చేలా గ్యాస్ ఏజెన్సీ మంజూరు చేయాలని డీఆర్డీఓ శేషాద్రిని కలెక్టర్ ఆదేశించారు. గ్యాస్ ఏజెన్సీ తో మండల సమాఖ్య ఆర్థికంగా మరింత బలపడుతుందని పేర్కొన్నారు. మండల సమాఖ్య బాధ్యులు ఎస్ హెచ్ జీ సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, డి.పి.ఎం. వంగ రవీందర్, ఏపీఎం వాణి ఎస్ హెచ్ జీ సభ్యులు, తగితరులు ఉన్నారు.

## యువత సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టుల.

*ముస్తాబాద్,ప్రభాతవార్త:*

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయాలని , నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని.నిరుద్యోగ యువత హక్కుల సాధనకై చలో సచివాలయం ముట్టడినీ పిలుపునిస్తే పోలీసులచే అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు డివైఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు గాంతుల మహేష్ అన్నారు. శాంతియుతంగా జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి,రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాజకీయ జోక్యం లేకుండా రాజీవ్ యువ వికాస్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలి.రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చలో సచివాలయ కార్యాలయాన్ని ముట్టడిని పిలుపునిస్తే పోలీసులచే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఎన్ని అక్రమ అరెస్టులు నిర్బంధాలు పెట్టిన చలో సచివాలయం ముట్టడికి విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతలతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా మరింత ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అరెస్ట్ అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహనీయుల సేవలు చిరస్మరణీయం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



మహనీయుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతి, వేడుకలను దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో డి.వై ఎస్ ఓ రాందాస్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రాజ మనోహర్ రావు,జిల్లా అధికారులు , సిబ్బంది, కుల సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

*గంభీరావుపేట: ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి పెట్టుబడుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కార్మిక సంఘ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట సార్వత్రిక సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో కార్మిక, ఉద్యోగ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ చెందిన పలువురు పారిశుద్ధ్య కార్మికులు సిఐటి నాయకులు పాల్గొన్నారు.



## జూలై 9న దేశ వ్యాప్త సమ్మెతో ఎలాంటి ప్రయోజనం లేదు

**సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



జూలై 9న ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెతో ఎలాంటి ప్రయోజనం లేదని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలోని బిఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్మిక హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మిక వర్గం వైపే బిఎంఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. కార్మిక వర్గానికి ఎన్నో తీరని సమస్యలు ఉన్న వాటి జోలికి పోకుండా కేవలం 4 లేబర్ కోడ్‌లను ముందుకి తెచ్చి ఒక రోజు సమ్మెకు పిలుపునివ్వడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు.లేబర్ కోడ్‌ల్లో ఏముందో కార్మిక వర్గానికి నిజంగా తెలియజేశారా అని, కార్మిక వర్గంలో ఉనికి కోసమే తప్ప దేశ వ్యాప్త సమ్మెతో కార్మిక వర్గానికి ఏమైనా ప్రయోజనం ఉందా అని ప్రశ్నించారు.సమ్మెకు బిఎంఎస్ దూరంగా ఉంటుందని స్పష్టం చేస్తూ కార్మిక వర్గం సమ్మెపై ఆలోచన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పొన్నమనేని వేణుగోపాల్, అరుకాల ప్రసాద్, వడ్డెపల్లి కుమారస్వామి, అనప రమేష్, పాక కృష్ణ, ప్రమోద్, నర్సయ్య, నాయక్ తదితరులున్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై సమ్మెలో పాల్గొనండి

గోదావరిఖని,ప్రభాతవార్త:



కార్మికులను కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై జూలై 9న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు.సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఏరియా వర్క్‌షాప్‌లో శుక్రవారం జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని,నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు ఐ.కృష్ణ, జి.రాములు, రాయలింగ్, శేఖర్, ఈ.నరేష్, మాతంగి రాయమల్లు, ఐ.రాజేశం, ఎస్.ప్రసాద్, ఎం.రామస్వామి, విజేందర్ రెడ్డి, కనుకయ్య, రాయపోషం తదితరులున్నారు.

## టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



జూలై 9న జరుగనున్న దేశ వ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3, సిహెచ్‌పి, బేస్ వర్క్‌షాపులలో శుక్రవారం జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్‌లు మార్చిందని, దీన్ని నిరసిస్తూ దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో కార్మిక వర్గం జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, రాజరత్నం, జిగురు రవీందర్, అన్నారావు, గంధం సాంబశివరావు, సెగ్గెం శంకర్, కుమారస్వామి, సాగె క్రిష్ణ, అల్లి రమేష్, కొమురయ్య, నవీన్ కుమార్, ప్రణయ్, మధు, కుంట ప్రవీణ్, వెంకటయ్య, సత్యం, కుమార్, సతీష్ తదితరులున్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని కస్టమర్లకు అందించాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నాణ్యమైన కస్టమర్లకు ఆహారాన్ని, ఆహార పదార్థాలను అందించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సూచించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో రాగినేడు, రాఘవాపూర్ పిహెచ్‌సి డాక్టర్ల సహకారంతో పెద్దపల్లిలోని హోటల్, బార్ అండ్ రెస్టారెంట్లు, కూరగాయల మార్కెట్, చికెన్, మటన్, ఫిష్ వ్యాపారస్తులతో శుక్రవారం సమావేశం నిర్వహించి ఆయన అవగాహన కల్పించారు.పట్టణంలో ఇటీవల కాలంలో నాణ్యమైన భోజనం అందించడం లేదని పలు హోటల్లపై అనేక ఫిర్యాదులు రావడం జరిగిందని, అలాంటి హోటలను తనిఖీ చేసి జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రతి హోటల్ బార్ అండ్ రెస్టారెంట్, టిఫిన్ సెంటర్, ఫాస్ట్ ఫుడ్ యజమానులు కిచెన్, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మీ వద్దకు వచ్చే కస్టమర్లకు తాజాగా ఉన్నటువంటి నాణ్యమైన భోజనం అందించాలని, కుళ్లిపోయిన లేదా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు విక్రయించినట్లయితే జరిమానాలు విధిస్తూ మరల ఫిర్యాదులు వచ్చినట్లయితే ఆ హోటల్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రతి దుకాణ యజమాని ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, పాత లైసెన్స్ కలిగి ఉన్నవారు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మనోహర్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాములు, రాగినేడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ స్వాతి, అర్బన్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్, ఎఎన్ఎంలు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రాజెక్ట్ శక్తి అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్ట్ శక్తి కార్యక్రమం అమలు కోసం పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా పాఠశాలల్లో విద్యార్థులు తమ పాఠశాలలను సురక్షిత, గౌరవ భరితమైన స్థలంగా భావించి, సమానంగా పాల్గొనే విధంగా ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించబడిరదని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మీయత భావం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి దశగా డేటా సేకరణ చేపడుతున్నారని , విద్యార్థుల భావజాలాన్ని అర్థం చేసుకోవడానికి, అవసరాలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించబడుతోందని, ఇందులో డేటా ఎలా సేకరించాలి, దాన్ని ఎలా విశ్లేషించాలి అనే అంశాలపై శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలి

**పోలీస్ అధికారులతో సమీక్ష జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:

రోడ్డు సేఫ్టీ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పోలీస్ అధికారులతో ఇసుక,మట్టి తరలింపు,సీనియర్ సిటిజన్ యాక్ట్ అమలు వంటి పలు అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డిసిపి కరుణాకర్‌లతో కలిసి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, ఏసిపి ట్రాఫిక్ శ్రీనివాస్,రవాణా అధికారి రంగా రావు, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య త్యాగం సమానత్వం కోసం పోరాడే ప్రతి వ్యక్తికి బలాన్ని ఇస్తుంది

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దొడ్డి కొమురయ్య త్యాగం సమానత్వం కోసం పోరాడే ప్రతి వ్యక్తికి బలాన్ని ఇస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. సిపిఎం పార్టీ పెద్దపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, మహిళలు, ఇతర అణగారిన తరగతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు, హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమాలు కొమురయ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీపెల్లి రవీందర్, నాయకులు నవీన్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, సాగర్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ యూత్ నాయకుల ముందస్తు అరెస్ట్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలో బిఆర్ఎస్, యూత్,విద్యార్థి నాయకులను హైదరాబాద్ చలో సెక్రటేరియట్ పిలుపులో భాగంగా పోత్కపల్లి పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడం జరిగిందని యువత మండల అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఈసందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల హామీలతో గద్దెనెక్కి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా జాబ్ క్యాలెండర్ ను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తే ఇలా అక్రమ అరెస్టు లు చేయాల్సిన అవసరం ఉండదని ఇకనైనా మేనిఫెస్టో లో పెట్టిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకోవాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని కోరారు.అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్,మేర్గు మణికంఠ,గడ్డం అజయ్,కుమార్,చెరుకు సాగర్ ఉన్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యున్ని మర్యాదపూర్వకంగా కలిసిన దాసరి స్వప్న మహేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ జ్యోతిభవన్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్‌ను ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల స్మారక కార్యక్రమాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని, ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, పి.రామకృష్ణ కిషోర్ యాదవ్ తదితరులున్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో వి.హబ్ యువ వేదిక సమావేశం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విహబ్ ఫౌండేషన్,ఆల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గ్రాస్ రూట్ యువ ఇన్నోవేషన్ ప్రోగ్రాంలో భాగంగా యువ వేదిక అనే ప్రతిష్టాత్మక కార్యక్రమం కరీంనగర్ జిల్లా విభాగం కోసం ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల లో ఘనంగా శుక్రవారం ప్రారంభిం చారు. విహబ్ ఫౌండేషన్ స్టూడెంట్ ఇన్నోవేషన్ ఎక్స్పరిమెంట్స్ ప్రాజెక్టు బృందానికి చెందిన ప్రాజెక్టు మేనేజర్లు, కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డితో పాటు టాస్క్ డిస్ట్రిక్ట్ రీజినల్ కోఆర్డినేటర్ గంగా ప్రసాద్ పాల్గొన్నారు. కళాశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా వారిలోని సృజనాత్మకత, నాయకత్వ గుణాలను




వెలికి తీస్తాయని వివరించారు. విద్యార్థుల కలలు సాకార రూపం దాల్చే దిశగా ఆల్ఫోర్స్ కళాశాల ఎప్పుడూ ముందుగా ఉంటుందని తెలిపారు. వి హబ్ యువ వేదిక ప్రాజెక్టు మేనేజర్ అలీ తాజ్ మాట్లాడుతూ ఒక ప్రాజెక్టు ఆలోచనని జీవితాన్ని మార్చగలదు అని అన్నారు. విద్యార్థుల ఆలోచనలకు తాము విహబ్ ద్వారా కార్యాచరణ మద్దతును అందిస్తామని, వారి ఆవిష్కరణలకు అవసరమైన మార్గ నిర్దేశము, మెంటరింగ్ తో పాటు తెలంగాణ ప్రభుత్వాల నుండి గ్రాంట్స్ పొందే అవకాశాలను కూడా కల్పిస్తామని తెలిపారు. అలాగే ఈ ప్రాసెస్ ద్వారా విద్యార్థి ఒక ఉద్యోగి నుండి ఉద్యోగ ధాతగా స్టార్టప్ వ్యాపారవేత్తగా మారతారని అన్నారు. ఈ వేదిక ద్వారా విద్యార్థులు తమ స్వంత ఆలోచనలను ఒక స్థిరమైన స్టార్టప్ గా అభివృద్ధి చేసుకునే నైపుణ్యాలని పొందగలుగుతారని యువ వేదిక కార్యక్రమం జిల్లా స్థాయిలో యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు అడిగిన సందేహాలకు ప్రాజెక్టు మేనేజర్ తాజుద్దీన్ అలీ తాజ్ తో పాటు రేఖా మేఘన, సౌమ్య,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యార్థుల సందేహాలని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి గురు ప్రసన్న ప్రాజెక్ట్ మేనేజర్ తో పాటు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందము, విద్యార్థినులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ యువతకు ఉచితంగా డేటా ఇంజనీర్ కోర్సు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



సత్యసాయి సేవా సంస్థ, నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును అందిస్తోందనీ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ కోర్సుకు 20222025 మధ్య బీఎస్సీ, ఎమెస్సీ, బిటెక్, ఎంటెక్, లేదాఎంసీఏ పూర్తిచేసిన పట్టభద్రులు అర్హులనీ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు http://www.sethu.ai లో నమోదు చేసుకోవచ్చు లేదా 9052372023 కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు ఎంపికైన అభ్యర్థులకు బేసిక్, అడ్వాన్స్డ్ పైథాన్, సీక్వెల్ , బీఐ టూల్స్ తో పాటు సాఫ్ట్ స్కిల్స్ లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారని వివరిం చారు. తరగతులు హైదరాబాద్ లోని సత్యసాయి స్కిల్ సెంటర్ లో ఆఫ్లైన్ లో జరుగుతాయన్నారు. కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్మెంట్ సహాయం కూడా అందిస్తారనీ ఆ ప్రకటనలో సత్య సాయి సేవ సంస్థ బాధ్యులు పేర్కొన్నారు.

## గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి తరలివెళ్లిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**




రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో స్ఫూర్తిదాయకంగా శుక్రవారం నిర్వహింపబడే గ్రామ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఘన స్వాగతం తెలిపేందుకు భారీ కాన్వాయ్ తో కరీంనగర్ నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు"అల్ఫోర్స్" డాక్టర్ వి. నరేందర్ రెడ్డి బయలుదేరారు. శుక్రవారం పలువురు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పద్మనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఏర్పాటుచేసిన భారీ కాన్వయ్ ని జండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఇది చాలా హర్షించదగ్గ విషయమని ముఖ్యంగా రైతులకు బాసటగా నిలవడమే కాకుండా వారికి ఆర్థికంగా చేయూతనందించడం రైతాంగానికి గొప్ప వరమని చెప్పారు. అదేవిధంగా భారతదేశంలోని రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం జయప్రదం చేయడానికి కృషి చేసిన ప్రతినిధులందరికీ అందరికీ సన్మానించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వచ్చిననటువంటి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## గురుకులల్లో మంచి విద్య లభిస్తుంది.

### దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ జగన్నాథం

**మానకొండూర్, ప్రభాతవార్త:**

గురుకుల విద్యాలయంలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, క్రమశిక్షణను నేర్పించి వారిని మంచి మార్గంలో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం అన్నారు. శుక్రవారం మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జగన్నాథం మాట్లాడుతూ..ఐదవ తరగతి లో నూతనంగా ఎంపికైన విద్యార్థులకు గురుకులవిద్యాలయంలో అందించే సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల సర్వోతో ముఖాభివృద్ధికి గురుకులాలు పాటు పడుతున్నాయని కొనియాడారు. విద్యార్థులను మా సొంత పిల్లల్లాగా బాగోగులను చూసుకుంటామని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై హౌస్ మాస్టర్, హెల్త్ సూపర్వైజర్ లేదా ప్రధాన చార్యుల ఫోన్లకు మాత్రమే స్పందించాలని కోరారు. విద్యార్థులకుచదువుతోపాటు క్రీడలలో రాణించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. పిల్లలకు గురుకులంలో ఏ సమస్యలు ఉన్న తల్లిదండ్రులుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కొమురయ్య, ఉపాధ్యాయులు అశోక రెడ్డి, శివ ప్రసాద్, రేణుక, అరుణ వెంకట, స్వప్న, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## భగవతి,ఆర్విన్ ట్రీలో డిజిటల్ క్యాబినెట్ ఎన్నికల సందడి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**




కరీంనగర్ పట్టణంలో పాఠశాల స్థాయి ఎన్నికలలో మొట్టమొదటిసారిగా డిజిటల్ విధానంలో ఎన్నికలను భగవతి,ఆర్విన్ ట్రీ పాఠశాలలో నిర్వహించడం శుక్రవారం జరిగింది. ఈ ఎన్నికలలో ప్రత్యక్షంగా హెడ్ బాయి,హెడ్ గర్ల్ ను పరోక్షంగా టిమ్ లీడర్స్ ను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల కార్యక్రమంలో బ్యాలెట్ పేపరు,ఈవీఎం లకు బదులుగా ఆన్లైన్ ఓటింగు పద్ధతి ద్వారా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ విధానము ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో కొత్తది. పాఠశాల కోఆర్డినేటర్ ప్రయోగాత్మకంగా రెండు రోజుల ముందు నుండే విద్యార్థులకు ఆన్లైన్ ఓటుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భగవతి,ఆర్విన్ ట్రీ విద్యాసంస్థల ఛైర్మన్ బి. రమణ రావు మొదటి ఓటు హక్కును వినియోగించుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రమణ రావు మాట్లాడుతూ ఓటు పట్ల,ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్య విధి విధానాలను వివరించారు. ఎవరికి వారే తమ రహస్య ఓటు విధానం ద్వారా నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## హైదరాబాద్ కు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నేతలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో జరిగిన సన్నా హక సమావేశానికి మానకొండూరు మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ర్యాలీగా తరలి వెళ్లారు. ముందుగా వివిధ గ్రామాలలోని గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామాలలో నుండి ర్యాలీగా బయలుదేరి, మానకొండూర్ నుండి రవీంద్ర చారి ఆధ్వర్యంలో హైదరాబాదుకు బయలుదేరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా రోశయ్య జయంతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. దేశ చరిత్రలో ఏడుసార్లు వరుసగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన రోశయ్య, తమిళనాడు గవర్నర్ గా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గొప్ప సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు,నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, కలెక్టరేట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## చిగురుమామిడి ఎస్సైగా ఆర్ సాయి కృష్ణ

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

చిగురుమామిడి మండల నూతన ఎస్సై గా ఆర్ సాయి కృష్ణ గురువారం రోజున విధుల్లో చేరి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ట్రైనీ ఎస్సై గా గత జూన్ లో ఇదే పోలీస్‌స్టేషన్ లో శిక్షణ పూర్తి చేసుకున్న వీరు చిగురుమామిడి పోలీస్‌స్టేషన్ కు ఎస్సైగా తొలి పోస్టింగ్‌పై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై సందెబోయిన శ్రీనివాస్ జిల్లా ఎస్బి శాఖ కు బదిలీ అయినట్లు తెలిసింది. మూడు నెలల కాలానికే బదిలీ పై వెళ్లిన ఎస్సై శ్రీనివాస్ శాంతిభద్రతల పరిరక్షణలో, గుడ్ అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లో తనదైన ముద్రవేసి మండల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.




నూతన ఎస్సై సాయికృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం అని, డీజేలకు అనుమతులు లేవని, ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసి పట్టుబడితే చట్టపరమైన శిక్షలు తప్పవని అన్నారు. మీ పరిసరాల్లో డ్రగ్స్, గంజాయి కదలికలు ఉన్నట్లు మీ దృష్టికి వస్తే పోలీస్ శాఖకు తప్పని సరిగా సమాచారం ఇవ్వాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై సాయికృష్ణ మండల ప్రజలను కోరుతున్నారు.

# ముంపు ప్రాంతాలను రక్షించండి.. రోడెక్కిన బిజెపి నేతలు..

## మున్సిపల్ ముట్టడికి తీవ్ర ప్రయత్నం.. అడ్డుకున్న పోలీసులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దక్షణ భారతదేశంలోనే ఆ పట్టణం రెండోవ అతిపెద్ద కాటన్ మోడల్ మార్కెట్. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రం. నిత్యం వందల కోట్లల్లో వ్యాపార లావాదేవీలు, వేల కోట్లలో వార్షిక లావాదేవీలు. ఇంత పెద్ద మున్సిపాలిటీలో ప్రతియేట లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై సుమారు వెయ్యి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. దీనిపై నాడు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేడు పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఎలాంటి నిర్దిష్ట శాస్త్రీయ పద్దతిలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆగ్రహించిన భారతీయ జనతా పార్టీ నేతలు గత 15రోజులుగా జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, మోత్కుల గూడెం, కృష్ణకాలనీ, పద్మశాలివాడ ముంపు ప్రాంతాలను తిరిగి అన్ని వర్గాల ప్రజల మొర విని పాలక ప్రభుత్వాల కళ్లు తెరిపించేందుకు శుక్రవారం జమ్మికుంట పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీచౌక్ నుండి మున్సిపాలిటీ వరకు భారీ ర్యాలీగా వెళ్లి మున్సిపాలిటీ ముట్టడికి ప్రయత్నించగా, అప్పటికే అప్రమత్తమైన పోలీసులు బిజెపి నేతలను అడ్డుకున్నారు. దీనితో కార్యాలయం ముందట బిజెపి నేతలు, కార్యకర్తలు నేలపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, కొలకాని రాజు, జీడి మల్లేష్‌లు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని ముంపు ప్రాంతాలను గడిచిన 10 సంవత్సరాలలో ఇప్పటికి 5-6 సార్లు కాలనీలు మునిగిపోయి, ప్రజలు వరదనీటిలో సర్వం కోల్పోయి, ప్రాణాలు





అరచేతిలో పట్టుకుని బతుకు జీవుడా.. అని బిక్కుబిక్కుమని బయటపడ్డ సంఘటనలు బిజెపి నేతలు ఈ సందర్భంగా గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో 2021 ఉప ఎన్నికల సమయంలో అప్పుడు మరోమారు ముంపు ప్రాంతాలు నీట మునిగి పోవడంతో 10మంది క్యాబినేట్ మంత్రులు, 15మంది ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ చైర్మన్‌లు, ఎంతో మంది నేతలు వచ్చి కంటితుడుపు చర్యగా సానుభూతి తెలిపారే తప్ప. జమ్మికుంట హౌసింగ్‌బోర్డు కాలనీలో, అంబేద్కర్ కాలనీలో ఒక బస్తా సిమెంట్‌తో మరమత్తులు చేపట్టిన ప్రజాప్రతినిధి లేదని, బిజెపి నేతలు తీవ్రంగా దుయ్య బట్టారు. ప్రభుత్వాలు మారిన, జమ్మికుంట పట్టణంలోని ముంపు ప్రాంతాల ప్రజల స్థితిగతులు మారలేదని పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. పాలక ప్రభుత్వాలు మొన్నటి వరకు అధికారంలో ఉండి, మున్సిపాలిటీ పరిధిలో ముంపు ప్రాంతాలకు రక్షణ కల్పించలేకపోయారని ఇప్పటికైన మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాల స్థితిగతులను వారికి వెల్లడించడం జరిగిందని, ఫీల్డ్ మీదికి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, చివరికి మున్సిపల్ కమీషనర్ సైతం చూసి పోయారని మళ్లి వర్షకాలం వచ్చింది. ఎప్పుడు కాలనీలు మునుగుతాయోంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో అందుబాటులో ఉండడంలేదని, వెయ్యికోట్ల రూపాయలు తీసుకువచ్చి, నియోజకవర్గ అభివృద్ధి చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కనీసం ఎమ్మెల్యే నిధుల నుండి పట్టణంలోని ముంపు ప్రాంతాలకు ఒక్కపైస ఖర్చు చేయలేదని బిజెపి నేతలు ఎద్దేవ చేసారు. మున్సిపల్ కమీషనర్ తక్షణంగా ముంపు ప్రాంతాల ప్రజలను పట్టించుకుని ప్రభుత్వం నుండి అనుమతులు పొంది జమ్మికుంట పట్టణానికి వచ్చిన మూడు కోట్ల రూపాయలను ముంపు ప్రాంతాలకు కేటాయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని బిజెపి నేతలు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్‌లు డిమాండ్ చేసారు. అనంతరం మున్సిపాలిటీ మేనేజర్ రాజిరెడ్డికి 10 మంది నేతలు లోపలికి వెళ్లి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి, కోరె రవి, మధు, బచ్చు శివకుమార్, వేముల జగన్, మాజీ కౌన్సిలర్ తుడి రవిచందర్ రెడ్డి, లక్ష్మి, ప్రవీణ్, రవిందర్, సుధాకర్, రామస్వామి, ఇటుకల స్వరూప, మేడిపల్లి మహేష్, పొనగంటి రవికుమార్, ఉడ్గుల మహేందర్, ప్రణీత్, సమ్మయ్య, ప్రవీణ్, మేక సుదాకర్‌రెడ్డి, వెంకటేష్, సమ్మిరెడ్డి, సులోచన, గంగభవానితో పాటు పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

# పభుత్వంపై కోపం ఉంటే.. ప్రజలపై చూపించవద్దు..

## చెక్కుల పంపణీలో అలసత్వం అసలే వద్దు.. ఒడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటు ఇవ్వని హామీలను సైతం ప్రజలకు ఇస్తున్న విషయాన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు గుర్తించాలని పేద ప్రజల కోసం వారి ఆర్థిక పరిస్థితులు బాగలేక పోవడంతో ఆసుపత్రులపాలై ఇబ్బందులు పడుతున్న వారి కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చే సిఎంఆర్ఎఫ్ చెక్కులను వచ్చిన వెనువెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా లబ్దిదారులకు అందించాలని నెలల తరబడి కాలయాపన చేయడం చెక్కుల కాలపరిమితి ముగిసిపోవడం, వాటి తేదిలు దిద్దడం, కొట్టివేతలు చేసి, పంపిణీ చేయడంలో తత్సారం చేసి ప్రజలకు అందించడం సరైంది కాదని, ప్రభుత్వం కోపం ఉంటే ప్రభుత్వంతోనే పోరాడాలని ప్రజల జీవితాలతో కాదని




హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిపై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా దుయ్యబట్టారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం ఎమ్మెల్యే రాజకీయం చేయడం తగదని ఆయన హితవు పలికారు. వచ్చిన చెక్కులను వెనువెంటనే వారికి పంపిణీ చేస్తే వాళ్లను మనం ఆదుకున్న వార మవుతామని, ప్రజల సంతోషపడుతారని, రాజకీయ లబ్దికోసం జాప్యం చేయడం ఎవరికి మంచిది కాదన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చిన చెక్కులను పంపిణీ చేయడానికి సమయం లేదా..? అంటూ ప్రణవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులను పంపిణీ చేసే సమయంలో ముఖ్యమంత్రి ఫోటో తీసి చెక్కులు పంచుతున్నారని అంతలా చెక్కులు పంచడం ఇష్టంలేకపోతే పంపిణీ చేయడం మానివేయాలని ప్రణవ్ తేల్చి చెప్పారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి సోషల్ మీడియాలో తన సొంత ప్రచారం చేసుకోవడమే తప్ప. ఇక్కడి ప్రజల బాగోగులు, ఇక్కడ మంచిచెడ్డలు చూడవా...?

ఇదేక్కడి ప్రజాస్వామ్యం. గతంలో కూడా కాలపరమితి ముగిసిన చెక్కులను తారీఖులు దిద్ది రివాల్డేషన్ కోసం మరళ చెక్కులు పంపడం ఎమ్మెల్యేకు అనావాయితీగా మారిందని ఇది సరి కాదన్నారు. రాజకీయంగా ప్రభుత్వంతో పొరాడు. ఓట్టేసి గెలిపించిన ప్రజలతో కాదు.. ఇది సరైన పద్దతి కాదని కాంగ్రెస్ నేత ప్రణవ్ ఆలస్యంగా చెక్కులు పంపిణీ చేసిన సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసారు.

# ఓటరు నమోదును సమర్థవంతంగా నిర్వహించండి

## -- ఆర్‌డిఓ

**వీణవంక, ప్రభాత వార్త:** బూత్ స్థాయి అధికారులు ఓటరు నమోదు ను సమర్థవంతంగా నిర్వహించాలని హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రములో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓటరు నమోదు, చేర్పులు, మార్పులపై బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్ల కు ఒక్క రోజు శిక్షణ శిబరం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా ఆర్‌డిఓ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు కు అర్హులైన వారిని నమోదు చేయాలని, మరణించిన వారినీ ఓటరు జాబితా నుండి తొలగించాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారికి ఫారం 8 ద్వారా నమోదు చేయాలన్నారు. దీనిపై బూత్ స్థాయి అధికారులకు ఇబ్బందులు తలెత్తే సూపర్ వైజర్ల తో సలహాలు తీసుకోవాలని వివరించారు.



ఈ శిబిరంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్ తో రెవెన్యూ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు, కారోబార్లు పాల్గొన్నారు.




# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలో వివిధ కారణాలతో అనారోగ్యం బారినపడి ఆసుపత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి వీణవంక మండలంలోని మామిడాల పల్లి, దేశాయిపల్లి, కిష్టంపేట, ఎలబాకతో పాటు 21 గ్రామాల్లో బాధితులు దరఖాస్తుకొన్నారు. ఇటీవల ప్రభుత్వం నుండి సిఎంఆర్ఎఫ్ చెక్కులు రాగా శుక్రవారం ఎమ్మెల్యే పై గ్రామాల్లో ఇంటింటి వెళ్ళి బాధితులకు చెక్కులు అందజేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బాలకిషన్ రావు, మాజీ ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వనమాల సాదవ రెడ్డి తో వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# సమన్వయంతో పని చేస్తే స్వచ్ఛ హుజూరాబాద్

## -- సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని అందరూ సమన్వయంతో కలిసి పనిచేస్తే స్వచ్ఛ హుజురాబాద్ సాధ్యమని సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ బొనగిరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని 12వ, 13వ వార్డులోని కరీంనగర్ ప్రధాన రహదారి వెంట ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంను ఆయన పరిశీలించారు. హుజురాబాద్ నుండి కరీంనగర్ ప్రధాన రహదారి వెంట ఉన్న మల్టీ లేయర్ ప్లాంటేషన్ పనులను, రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలె బాలుర పాఠశాలలో విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని పిల్లలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడటం వల్ల సమాజానికి జరిగే దుష్పరిణామాలను వివరించి వాటిని ఎదుర్కోవడానికి పిల్లలు తమ వంతు ఏం చేయాలో కమిషనర్ సమ్మయ్య వారికి వివరించారు. అనంతరం హుజురాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో మొదటి, మూడవ శుక్రవారంలలో నిర్వహిస్తున్న పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. కాగా శుక్రవారం 70 కిలోల పొడి చెత్త సేకరణ జరగడం పట్ల ఆయన సిబ్బందిని అభినందించారు. 23వ వార్డు లో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందితో కలిసి మోఖా పై ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండుటకు గాను అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వచ్చే వ్యాధుల గురించి జాగ్రత్తల గురించి వివరించారు. కొత్తపల్లిలోని అంగన్ వాడి కేంద్రమును సందర్శించి, కేంద్రములోని చిన్నారులతో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయించారు. ఇప్పల నర్సింగాపూర్ లోని మహిళలు నాటిన 200 మొక్కలను పరిశీలించి, వాటి సంరక్షణ చేయుచున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, బస్తీ దవఖాన డాక్టర్ జరీనా, మేనేజర్ భూపాల్ రెడ్డి, జె. శ్రీకాంత్, రషీద్, సిబ్బంది పాల్గొన్నారు.



# వార్షిక ప్రణాళిక సాధనకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:

ప్రతి పాఠశాల తమ వార్షిక ప్రణాళిక సాధనకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి హెడ్ మాస్టర్ పాఠశాలలో చదివే పిల్లలు విద్యా సంవ



త్సరం ముగిసే నాటికి కనీస విద్యా ప్రమాణాలు కలిగి ఉండేలా చూడాలని అన్నారు.మ్యాథ్స్ డివిజన్ 60 శాతం, ఆంగ్లం రాయడం, చదవడం తెలుగు చదవడం వంటి విద్యా ప్రమాణాల సాధనకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వర్క్ బుక్స్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు.పేరెంట్ టీచర్స్ మీటింగ్ షెడ్యూల్ ప్రకారం జరగాలని తప్పనిసరిగా 60 శాతం తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సక్రమ మార్గంలో నడిస్తే భవిష్యత్ పూలవనంలా మారుతుంది

చదువుల్లో రాణించి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలి : పెద్దపల్లి ఎసిపి గజ్జి క్రిష్ణ


పెద్దపల్లి,ప్రభాతవార్త:



యువత సక్రమ మార్గంలో నడిస్తే భవిష్యత్ పూలవనంలా మారుతుందని పెద్దపల్లి ఎసిపి గజ్జి క్రిష్ణ అన్నారు. పెద్దపల్లిలో మహాత్మజ్యోతిభాపూలే పాఠశాల,కళాశాల విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం శుక్రవారం ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ మనకు ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని,తల్లి తండ్రి తరువాత ఒక గురువు మాత్రమే మన ఎదుగుదలకు దోహదపడతారని, విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. తాను కూడా గురుకులంలోనే చదివానని,గురువులు నేర్పిన చదువుతో ఉద్యోగం సాధించి అంచెలంచెలుగా ఎదిగి మీ ముందు నిల్చున్నానని ఆయన బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.సినిమాలు వేరు జీవితం వేరని ఇంటర్ నెట్ సమాజంలో మంచి చెడు తెలుసుకొని మంచిని స్వీకరించాలని అన్నారు.మత్తు పదార్థాలకు బానిసవుతూ యువత పెడదారి పడుతున్నారని,సక్రమ మార్గంలో నడిచి భవిష్యత్‌ను బంగారు మయం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సమాజంలో మత్తుపదార్థాలను నిర్మూలించాలంటూ ప్రతిజ్ఞ చేసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు, జ్యోతిబాపూలే కళాశాలల ఆర్ సీఓ ఎం.అంజలి, ప్రిన్సిపల్ మణిదీప్తి, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, కళాశాల సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రోశయ్య చిత్ర పటానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 50 ఏళ్ల క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉండి వివాద రహితుడిగా పేరు పొందారని అన్నారు.ఎంతో గొప్ప వ్యక్తిత్వం గల నాయకుడని,ఎన్నో పదవులు అధిరోహించారని, ఉత్తమ విలువలతో ఆ పదవులకే వన్నెతెచ్చిన రాజకీయ దురంధరుడు రోశయ్య అని కొనియాడారు.తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో అందరివాడని,ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా రోశయ్య సేవలు అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, భీమేశ్, సిసి ఆర్‌బి ఇన్స్పెక్టర్ సతీష్, ఎఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్‌లు సందీప్, ఇంద్రసేనా రెడ్డి, సంధ్య , ఆర్ఐలు దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్ తదితరులున్నారు.

# అగమ్యగోచరంగా ఆటో డ్రైవర్ల జీవితాలు

కాంగ్రెస్ హామీలపై ఆటో డ్రైవర్ల అసంతృప్తి

హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

ఆటో యూనియన్ జేఏసీ హెచ్చరిక

పెద్దపల్లి,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించడం వల్ల తమ జీవితాలు అగమ్యగోచరంగా మారాయని తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, రాష్ట్ర చైర్మన్ గాజుల ముఖేష్‌గౌడ్ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జిల్లా ఆటో యూనియన్ జేఏసీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటోడ్రైవర్ల కోసం సంక్షేమబోర్డు ఏర్పాటు,నెలకు రూ.12 వేల ఆర్థిక సహాయం,ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం వంటి అనేక వాగ్దానాలు చేశారని,ఈ హామీలను నమ్మి ఆటో డ్రైవర్లు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా,ఒక్క హామీ కూడా నెరవేరలేదని యూనియన్ నాయకులు మండిపడ్డారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం ఆటో డ్రైవర్ల జీవితాలపై దెబ్బ కొట్టిందని అన్నారు.ఈ పథకం అమలుతో తమ ఆదాయం పూర్తిగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేకుంట్ల సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి, చిలుముల కుమార్, తొగరి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుధాల సదానందం, జిల్లా కోశాధికారి లంకెల వెంకటేష్, బి పవర్ హౌస్ అడ్డ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జబ్బార్, గడ్డపల్లి గ్రామ అధ్యక్షులు బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కొణిజేటి రోశయ్య జయంతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి జిఎం బి.వెంకటయ్య హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.రోశయ్య జీవితం ఈతరం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్,ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు,ఎస్ఓటు జిఎం ఎం.రాముడు,డిజిఎం (పర్సనల్),అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు,ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, సివిల్ డివైఎస్ఇ వినయ్ సాగర్, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, డివైపిఎంలు వేణు గోపాల్, వంశీధర్, ఐటి ప్రోగ్రామర్ అశ్వని తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:



మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి,కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య,కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మహనీయులను ఒక కులానికో,ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అండర్ మేనేజర్‌లకు రెస్క్యూ శిక్షణ ముగింపు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో ఇనిషియల్ రెస్క్యూలో మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు రెండు వారాల పాటు ఇచ్చిన శిక్షణ శుక్రవారం పూర్తయ్యింది.ఈ కార్యక్రమానికి రెస్క్యూ జిఎం కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళా అండర్ మేనేజర్‌లకు సర్టిఫికేట్స్,డ్రెస్ కోడ్‌లను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొట్టమొదటిసారి సింగరేణిలో పని చేస్తున్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు రెస్క్యూలో శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు.ఈ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొ గలిగే నైపుణ్యం పెంపొందించుకోవాలని,విధి నిర్వహణలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి,ఇన్స్పెక్టర్ తిరుపతి,మూర్తి, ట్రైనర్స్ కిషన్ రావు, రెస్క్యూసిబ్బంది,శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులు ఉన్నారు.

# హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంకు కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి నుంచి తరలి వెళ్లారు.ప్రత్యేక బస్సులో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపుతో పెద్ద సంఖ్యలో శుక్రవారం ఇక్కడి నుంచి వెళ్లారు.తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందనవేణి రాజేందర్ యాదవ్, డి.కిషన్,శంకర్ తదితరులున్నారు.

# యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించాలి

రామడుగు ప్రభాతవార్త,

దేశ ఔన్నత్యాన్ని నలు దిశల చాటి చెప్పిన యువకిశోరం స్వామి వివేకానంద అని, యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుట కొరకు సాధన చేయాలి అని తహసిల్దార్ రాజేశ్వరి, మండల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, రక్షక బట అధికారి రాజు, మండల విద్యాధికారి వేణుగోపాల్ లు అన్నారు .జాతియ యువజన అవార్డు గ్రహిత అలువాల విష్ణు ఆధ్వర్యంలో శుక్రవారము రామడుగు మండలం వెదిరే ఎక్స్ రోడ్ వద్ద స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహా నికి, ప్రజాప్రతినిధులు, అధికారులు,యువకులు , ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ యువత సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. స్వామి వివేకానందుడు కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే బ్రతికిన ఆయనను నేడు మనం కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామంటే కారణం ఆయన యొక్క దార్శనికతనే ముఖ్య కారణమని అన్నారు.ఈ సంధర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి తెలంగాణకు నూతన యువజన విధానాన్ని ప్రకటించి, యువజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ, స్వామి వివేకానంద జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ పార్టీల నాయకులు మేకల



ప్రభాకర్ యాదవ్ జవ్వాజీ హరీష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలరహిత తెలంగాణగా మార్చేందుకు ప్రతి ఒక్క యువత కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, వివిధ పార్టీల నాయకులు నాగుల రాజశేఖర్ గౌడ్ ,మోడీ రవి, నేరెళ్ల ఆంజనేయులు గౌడ్, లేఖ రాజు, కిరణ్ తేజ, యువజన సంఘాల సమితి నాయకులు అమ్మిరి శెట్టి భూమిరెడ్డి, కొలిపాక కమలాకర్, గుండేటి శ్రీనాథ్, పన్యాల అశోక్ రెడ్డి, అలువాల శంకర్, పోచంపల్లి నరేష్, కటకం మనీష్, కొల్లురి అనిల్, అక్షయ్ యాదవ్, అశోక్, ఐలయ్య, సందీప్, సాయి ప్రసాద్, శ్రీనివాస్, సాయి కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సహకార సంఘాల పనితీరుపై విద్యార్థులకు అవగాహన

మల్యాల, ప్రభాతవార్త

గ్రామాలలో సహకార సంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా సేవ లందిస్తున్నట్లు సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం అన్నారు, శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని జెడ్పి బాలికల హైస్కూల్లో అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకొని దేశ అభివృద్ధిలో సహకార సంస్థల సేవలు పాత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించారు, అంతేకాకుండా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలతో పాటు అందిస్తున్న సేవలు, పనితీరు ఉపయోగాల పట్ల వివరించారు, మల్యాల బ్యాంకు మేనేజర్ మార్కండేయులు మాట్లాడుతూ,బ్యాంకింగ్ వ్యవస్థ లో సహకార సంఘాల పాత్ర అమోఘమని, డిజిటల్ లావాదేవీ ల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు, కార్యక్రమంలో బాలికల హైస్కూల్



హెడ్మాస్టర్ నీరజ, జూనియర్ అసిస్టెంట్ అశోక్ కుమార్, మల్యాల, పోతారం ,నూక పల్లి తక్క లపల్లి సింగిల్ విండో సిఈఓ లు రుత్త శ్రీనివాస్, కంటం గంగాధర్, పింగళి అనిల్ కుమార్, కొమరవెల్లి మనోజ్ కుమార్ పాల్గొన్నారు,

## కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

మల్యాల, ప్రభాతవార్త,

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ అన్నారు..శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో రికార్డులను పరిశీలించి తరగతి గదులను పరిశీలించారు.. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు తరగతులకు రెగ్యులర్ గా హాజరు కావాలన్నారు.విద్యార్థులు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుమందు పదార్థాలకు దూరంగా ఉండాలని, లేనిచో భవిష్యత్తు అంధకారమవు తుందన్నారు..మత్తు పదార్థాలు వాడటం వల్ల నేర ప్రవృత్తి పెరుగు తుందన్నారు.. త్వరలోనే అన్ని జూనియర్ కళాశాలల్లోని తరగతి గదుల్లో సీసీ కెమెరాలు అమర్చడం జరుగు తుందన్నారు. విద్యాబోధనలో నాణ్యత కోసం ప్రతి తరగతి గదిలో సీసీ కెమెరాలు అమర్చడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి. శ్రీవాణి అధ్యాపకులు అత్తినేని శ్రీనివాస్, యముల శ్రీనివాస్, మహమ్మద్ నవాబ్, వేనపెల్లి సంధ్య, పురాణం శ్రీధర్, బాసని నరేష్, దమ్మయ్య గారి శ్రీకాంత్, గగడం రచన, కేశవేణి శ్రీనివాస్, నగునూరి పూర్ణిమ,కడారి అనూష,లైబ్రేరియన్ ఆవారి సంపత్ కుమార్ పాల్గొన్నారు..

## పోతారంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం

**మల్యాల, ప్రభాతవార్త** అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా శుక్రవారం మల్యాల మండలంలోని పోతారం సింగిల్ విండో కు చెందిన గోదాం ఆవరణలో మొక్కలు నాటారు, ఈ సందర్భంగా సహకార సంఘాల సేవల గురించి వివరించారు, కార్యక్రమంలో విండో అధ్యక్షులు సాగర రావు, సీఈఓ గంగాధర్,విండో డైరెక్టర్లు,దత్తత అధికారి అశోక్ కుమార్ పాల్గొన్నారు



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం మానాల 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించ కార్యక్రమం చేపడుతున్నందున శనివారం రోజు ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మల్యాల విద్యుత్తు సబ్ స్టేషన్ ఏ.ఈ దయానంద్ తెలిపారు, దీనివలన తకలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మానాల వ్యవసాయబావులకు, గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు

## ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

మండల విద్యాధికారి పి మోహన్



చొప్పదండి ప్రభాతవార్త, మండల పరిధిలోని వెదురుగట్ట ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సామాజిక సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి పి మోహన్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి అన్నారు ఈ మేరకు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి అనిత లు వారి సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు బ్యాగులు వాటర్ బాటిల్ పౌచులు ప్లేట్లు గ్లాసులు బౌల్స్ తదితర వస్తువులను తమ సొంత ఖర్చులతో అందించగా వారు ప్రధానం చేసి మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు ఉన్నారని తెలిపారు తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు దామర అశోక్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి సిఆర్పి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## అగ్ని ప్రమాదాల పై విద్యార్థులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక అధికారి ఆదేశానుసారం చొప్పదండి అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు అగ్ని ప్రమాదాలు ఏ విధంగా సంభవిస్తాయి వాటిని ఏ విధంగా నివారించాలి అనే అంశాలపై ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జంగం శ్రీనివాస్ ఎల్ఎఫ్ ఎన్ నరేందర్ అగ్నిమాపక సిబ్బంది ఈ శశి కుమార్ ఎం నరేందర్ కే సతీష్ బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు ఈ మేరకు పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన తెలంగాణ బోనాలలో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థి దశ నుండి ప్రతి విద్యార్థి మన రాష్ట్ర దేశ సంస్కృతులపై అవగాహన కలిగి ఉంటేనే భావితరాలకు అందించగలుగుతామని అన్నారు అందుకే పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అర్షనీయమని అన్నారు విద్యార్థులు తెలంగాణ బోనాలను ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి మేడి సాంబయ్యగౌడ్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## సాయి సేవా సమితి ఆద్వర్యంలో ఆషాడమాసం గోరింటాకు మహోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త,

సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యురాలు దండె లావణ్య ఆద్వర్యంలో సాయిబాబా మందిరంలో ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు లలిత సహస్రనామ పారాయణం ఘనంగ నిర్వహినచారు. సేవా సమితి బృందం సభ్యులు భారీగా ఫాల్గొన్నారు.ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి మాట్లాడుతు... ఆషాడమాసంలో అందరు ఆయు ఆరోగ్యాలతో సఖ సంతోషలతో ఉండాలని కోరుకుంటారని అందులో బాగంగా ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన సాయి మహిళా సేవా సమితి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి,అరుణ దంపతులు, దండె లింగన్న, దూస రాము పిట్టల లచ్చన్న, దండె లావణ్య, దూస లావణ్య, కటకం రమాదేవి దండె జమున, పిట్టల పద్మావతి, బ్రాహ్మణపెల్లి లత, దూస అరుణ, కొత్తూరి స్వతంత్ర భారతి, వొజ్జల భారతి, వెంగళ భారతి, గుర్రం విజయలక్ష్మి, పద్మ, కవిత, సిరిపురం లక్ష్మి, కొత్తపెల్లి మంజుల, పాల్గొన్నారు.



## చతుర్వేద స్మార్త పరీక్షలకై వేములవాడకు వేద పండితులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వేద పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి 6 వరకు నిర్వహించబడనున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద విద్యార్థులకు చతుర్వేద పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షాధికారులుగా పాల్గొనేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన వేద పండితులు పరీక్షాధికారులు వేములవాడకు వచ్చారు. ఋగ్వేదం కు కొత్తరి కామేశ్వర శర్మ, చింతలపల్లి ఉమా శంకర్ శర్మ శుక్ల యజుర్వేదంకు పెడిసనగంటి కృష్ణమూర్తి అవధాని, ఆరాధ్యుల బాలకృష్ణ ఘనాపాటి కోట ఖగారస్, కృష్ణ యజుర్వేదంకై అన్నవరపు సూర్యనారాయణ శాస్త్రి, చిట్టి హనుమత్ శాస్త్రి, కూచిభట్ల తారక రామ కుమార శర్మ, గుళ్లపల్లి సీతారామ శ్రీ హర్ష, సామవేదం (జైమిని శాఖ) కేదార్నాథ్ జోషి, డి.శైలేష్, సామవేదం (రాణాయనీయ శాఖ) కోట పంచముఖ శర్మ, చిట్టెల్ల వెంకట సుబ్రహ్మణ్య శర్మ, అధర్వణ వేదం దినకర్ సుధాకర్ జోషి, వేలేటి సిద్ధ రామేశ్వర శర్మ, వివికేఎస్ కృష్ణ తేజ శర్మ, ఆపస్తంభ స్మార్తం ఎం.నాగ వెంకట పవన కుమార శర్మ, గోపన్నగారి శివ ప్రసాద్ శర్మ, అశ్వలాయనస్మార్తం రామ భరద్వాజ శర్మ, స్మార్తం నమిలికొండ రాజేశ్వర శర్మ, మూర్తి సత్యనారాయణ శర్మ, గోపన్నగారి గణేష్ శర్మ వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు, విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వేములవాడ రాజరాజేశ్వర దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త.



అనుమతి లేని ప్రైవేట్ పాఠవాలలను సీజ్ చేయాలని ఆర్ఎస్ఎఫ్ వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ బన్నాజీకి శుక్రవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు దూస సాయి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేనప్పటికీ పట్టణంలో విద్యార్థుల అడ్మిషన్స్ చేస్తూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కొనసాగుతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి ఫీజుల పేరిట లక్షల రూపాయలు దండుకొని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విదా ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపూరి విష్ణు వర్ధన్, బాస అభిషేక్, తాంద్ర రామ్ చరణ్, మోక్షిత్, నవీన్, కార్తీక్, సాగర్, అభినయ్ తదితరులున్నారు.

## ఆటోను ఢీకొట్టిన స్కూల్ బస్సు

### - 9 మందికి గాయాలు - ఆసుపత్రికి తరలింపు

### - మైదంబండ వద్ద ఘటన

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని మైదంబండ వద్ద ఓ ఆటోను స్కూల్ బస్సు వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. సెంటినరీకాలనీలోని ప్రగతి స్కూల్‌కు చెందిన టిఎస్ 02 యుఎ 1616 నెంబర్ గల బస్సు డ్రైవర్ కొంతం నరేష్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి సెంటినరీ కాలనీ నుంచి మహిళా కూలీలను కేశనపల్లికి తీసుకు వస్తున్న ఆటోను వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో ఆటోలోని కలవేన కోమలత, సిద్ధి ఉమ, చొప్పరి రాధ, మరో 6గురికి గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలాన్ని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ చేరుకొని గాయపడ్డ వారిని హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకొని ఆటో డ్రైవర్ గాడిచర్ల శంకర్ తండ్రి గాడిచర్ల రాజమల్లు స్సు డ్రైవర్ నరేష్‌పై ఫిర్యాదు చేశారు.

## నర్సింగాపూర్ లో గోరింటాకు సంబరాలు

చందుర్తి జులై : 4 ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోరింటాకులతో తయారుచేసిన సహజ మిశ్రమాన్ని విద్యార్థుల చేతులకు పెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసంలో వాతావరణం మార్పుల నేపథ్యంలో సహజంగా శరీరంలో కూడా అనేక మార్పులు వస్తాయన్నారు. గోరింటాకు శరీర చల్లదనానికి, బ్యాక్టీరియా, వైరస్ ల బారిన పడకుండా కొంతవరకు కాపాడుతుందన్నారు. అంతేకాకుండా పిల్లల్లో ఆనందం, ఉత్సాహం, సృజనాత్మకత పెంపొం దించడానికి ఈ గోరింటా ఉత్సవం దోహదపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు రసాయనాలతో తయారైన గోరింటాకు వాడకుండా సహజంగా చెట్ల నుంచి సేకరించిన ఆకులతో తయారుచేసిన మిశ్రమాన్నీ వాడాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం .అనిత, బానోతు రాజు, సంపతి రమేష్, ప్రణవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య వర్ధంతి వేడుకలు

చందుర్థి జూన్ 4 ప్రభాతవార్త:

దేశం కోసం రాష్ట్రం కోసంసేవలందించి ప్రాణ త్యాగాలు చేసిన పోరాట యోదులు త్రివర్ణ పతాక రూపకర్త పింగలి వెకయ్య వర్ధంతి వేడుకలను చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు, తెలంగాణ సాయుద పోరాట కర్త దొడ్డి కొమురయ్య వర్ధంతి, భారతజాతి ఔనత్యాన్ని ప్రపంచ దేషాలకు చాటిన స్వామి వివేకనంద వర్ధంతి బ్రిటీష్ సైన్యాన్ని తెల్లదోరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి గడగడలాడించిన అల్లూరి సీతారాజు జయంతిని ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్. న్యాతరి నాగమణి.చింతల హరిష్మా. యాస నవ్య. విద్యార్థులు పాల్గొన్నారు,

## ప్రభుత్వం తమను ఆదుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలో రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా దుకాణాలు పోతున్నందున షాపులలో పని చేసే గుమస్తాలు ఉపాధి కొల్పోతున్నందున తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వేములవాడ పట్టణ సిఐటియు కార్యాలయంలో టెంపుల్ రోడ్డు ఏరియా గుమస్తాల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి దుకాణాల్లో గుమాస్తాలుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నామని, దుకాణాలన్ని పోతున్నందున తమకు ఉపాధి లేక వేరే పని చేయలేక దుర్భర జీవితం గడుపుతున్నామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అవోక్, జిల్లా అధ్యక్షులు ఎగుమంటి ఎల్లారెడ్డి, గుమస్తాలు, ప్రకాష్, రాజు, శివ, సాయి తదితరులున్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

ప్రభాతవార్త కొనరావుపేట:

కార్యకర్తలకు అండగా ఉంటానని. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు శుక్రవారం మండలంలోని మరిమండ్ల గ్రామంలో బిజెపి కార్యకర్త కుమ్మరి దిలీప్ కు ప్రమాదవశాత్తు రెండు కాళ్లు విరిగాయి ఆయనను కేంద్ర మంత్రి పరామర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని కార్యకర్తల అండదండలు ఉంటేనే నాయకుడు ఎదుగుతాడని అన్నారు ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షులు బాలాజీ మహిళ అధ్యక్షురాలు తీగల జయశ్రీ రవీందర్ గౌడ్ జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డిమల్ల గోపి బిజెపి జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్రమాదంలో రెండు మేకల మృతి

చందుర్తి జులై 4 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఊర చెరువు ప్రాంతంలో పోచమ్మ గుడి సమీపంలో శుక్రవారం విద్యుత్ ప్రమాదంలో రెండు మేకల మృత్యువాత పడ్డాయి, బండపల్లి గ్రామానికి చెందిన మ్యాకల కొమురయ్య తన మేకల మందతో గ్రామ సమీపంలో మేకల కాస్తుండగా ప్రధాన విద్యుత్ వైర్లు కొట్టివేసిన చెట్టుపై తెగిపడడంతో విద్యుత్ షాక్ వల్ల గడ్డి మేస్తున్న మేకలు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాయి, వీటి విలువ 20 వేల వరకు ఉంటుందని బాధితుడు కొమరయ్య తెలిపారు, అలాగే విద్యుత్ షాక్ తో ఒక శునకం కూడా మృతి చెందింది.సెస్ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని కొమురయ్య డిమాండ్ చేశారు,

# వేములవాడ వార్త

## గంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి 15 ఫీట్ల దారి ఇవ్వండి

### ◉ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చిన గంగపుత్రులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని మూల వాగు బ్రిడ్జి వద్ద నెలకొన్న గంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి దారి లేదని శుక్రవారం రోజున గంగపుత్రులు మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల సంవత్సరాల నుండి మేము కుల దైవంగా భావించే గంగమ్మ గుడికి నిత్యం పూజలు జరుపుకుంటూ వస్తున్నాము. అయితే మున్సిపల్ అధికారులు కూరగాయలు అమ్మే విక్రయదారులకు స్టాల్స్ ఏర్పాటు చేసే క్రమంలో గంగమ్మ గుడికి వెళ్లే మార్గాన దారి చిన్నదిగా వదిలేసినారు. అక్కడికి వచ్చే భక్తులకు ఇరుకుగా మారి ఇబ్బందికరంగా ఉందని 15 ఫీట్ల దారి కావాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇవ్వగా వారు స్పందిస్తూ తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు కూర పర్షయ్య, పంపరి దేవయ్య, కూర జంపయ్య కూర ఎల్లయ్య, పంపరి గోపాల్, పూస రమేష్, కూర దేవేందర్, దివిటీ గణేష్, కూర అనిల్ తదితరులు గంగపుత్ర సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

రుద్రంగి-ప్రభాతవార్త:

రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి సంగీత అన్నారు. శుక్రవారంరుద్రంగి మండల దేగావత్ తండా గ్రామంలో గైదిగుట్టతండా, అడ్డబోరుతండా, వీరునితండా, దేగావత్ తండా నాలుగు గ్రామాల గిరిజన ప్రజలతో పీఎం జాతీయ గ్రామ ఉత్కర్ష్ వేడుకల్లో భాగంగా గిరిజనులకు ధర్తి అబా జన్ భగీధరీ అభియాన్పై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులుమాట్లాడుతూ గిరిజనులకు అందించే సబ్సిడీ పథకాలపై క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. గిరిజనులకు ఆరోగ్యం, సంక్షేమం, సామాజిక భద్రత, జన్ ధన్‌యోజన ఖాతాలు, ఇందిర సౌర గిరి జల వికాసం, హార్టికల్చర్, సబ్సిడీ లోన్స్, మొక్కల పెంపకం, ఉపాధి పనులు, ఆయుష్మాన్ కార్డులు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా పరిశ్రమల అధికారి భారతీ, తాసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజతో పాటు గిరిజనాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మంత్రి శ్రీధర్ బాబుచే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మంథని ప్రభాతవార్త: రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నేడు మంథనిపట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయ మన్నారు. శనివారం ఉదయం 8 30 లకు మంథని జూని యర్ కాలేజీ మైదానం లో రూ35 లక్షలతో నిర్మించబోతున్న సింథట ిక్ (ప్లాస్టిక్) టె న్నిస్ కోర్ట్ అదేవిధంగా రూ10 లక్షలతో మైదా నంలో చిల్డ్రన్ పార్క్ శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9 గంటలకు మంథని మున్సిపాలిటీ పరిధిలో బోయిన్ పేట వద్ద ఎకో పార్క్ లో రూ.12 లక్షల తో నిర్మించిన చిల్డ్రన్ పార్క్ ప్రారంభోత్సవము చేస్తారు. ఉదయం 9.30లకు మంథని, రామగిరి, ముత్తారం, కమా న్పూర్ నాలుగు మండలాల ప్రభుత్వ పాఠశాల లకు సిఎస్ఆర్ కింద 650 డ్యూయల్ డెస్క్ మరియు చైర్స్ ను జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో మంత్రి చేతుల మీదుగా ఉపాధ్యా యులకు అందజేయనున్నారు. జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో రూ.58 లక్షలతో సీడ్స్ ఎన్జీవో ద్వారా నిర్మించిన అధునాతనమైన డిజిటల్ క్లాసు లను, లైబ్రరీని ప్రారంభోత్సవము చేయనున్నారు ఉదయం 10 గంటలకు మంథని రావుల చెరువు కట్ట వద్ద ఆధునికరణ కొరకు రూ4 కోట్ల 5 లక్షల 50వేలతో బ్యూటిఫికేషన్ పనులకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు ఉదయం 10.30 లకు మంథని మున్సిపాలిటీ పోచమ్మ వాడ పాలకేంద్రం వద్ద ఉష ఇంటర్నే షనల్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభోత్సవంతో పాటు ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టోర్స్ ను సందర్శిస్తారు. ఉదయం 11 గంటలకు మంథని అయ్యగారి చెరువు కట్ట వద్ద ఆధునికరణ కొరకు రూ 2 కోట్ల 99 లక్షలతో బ్యూటిఫికేషన్ పనులకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11 30 గంటలకు సీతారామ సేవా సదన్ వారి సౌజన్యంతో మంత్రపురి మరియు పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థముక్తి దామం(గ్యాస్ ఆధారిత జ్వలన యంత్రం) మంత్రి చేతుల మీద ప్రారంభోత్సవం చేయనున్నారు. మధ్యాహ్నం12 గంటలకు మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగపురి వద్ద నిర్మించబోతున్న రూ 2 కోట్ల యాభై ఐదు లక్షలతో 33/11 కెవి సబ్ స్టేషన్ (విద్యుత్ ఉపకేంద్రం)గంగపురిలో శంకుస్థాపన చేయ నున్నారు.





# మంథని వార్త

## గొప్ప మనసును చాటుకున్న ఆమ్నాయ వర్ధిని సేవా సంస్థ

మంథని ప్రభాతవార్త:



ఆమ్నాయ వర్ధిని సేవా సంస్థ గొప్ప మనసు చాటుకున్నారు. శుక్రవారం మంథని పట్టణం బాలికల ఉన్నత పాఠశాలకు ఆమ్నాయ వర్ధిని సేవా సంస్థ నిర్వాహకులు ఓజ్జల గణేష్, నల్లగొండ హరి, దేవర్ల శైలేష్, నల్లగొండ వెంకన్న, వెంకట్, శివ సృజన్, దత్తు, ఆదిత్యలు కలిసి రూ. 25, 000 వేల విలువ గల చెక్కు ను పాఠశాల సామాగ్రి కోసం ప్రధాన ఉపాధ్యాయురాలు సుమలతకు అందజేశారు. సేవా దృక్పథంతో పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే ఫర్నిచర్ కొనుగోలు కొరకు సహాయం చేయడం పట్ల పాఠశాల తరపున ప్రధాన ఉపాధ్యాయురాలు సుమలత కృతజ్ఞతలు తెలిపారు.

## నోటీసు ఇచ్చారు వదిలేశారు...

గోదావరిఖని,ప్రభాతవార్త:



ఎన్టీపీసీలోని లక్ష్మీనరసింహ గార్డెన్ ఎసి ఫంక్షన్ హాల్లో అక్రమంగా నిర్మించారని ఆరోపిస్తూ స్థానిక న్యాయవాది సింగం జనార్ధన్ గౌడ్ గత సంవత్సరం సెప్టెంబర్ 12వ తేదీన ఫిర్యాదు చేయడంతో నవంబర్ నెలలో నోటీస్ జారీ చేశారు.అనంతరం 15 రోజుల తర్వాత షోకాస్ నోటీస్ జారీ చేయాల్సి ఉండగా, ఎనిమిది నెలలు గడుస్తున్నా ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని టౌన్ ప్లానింగ్ అధికారులు ఫంక్షన్హల్ యజమానితో కుమ్ముక య్యారని,కాబట్టే షోకాజ్ నోటీస్ జారీ చేయట్లేదని సింగం జనార్దన్ ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పీకింగ్ ఆర్డర్ జారీ చేయా లని విజ్ఞప్తి చేశారు.

## దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



జూలై 9న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను ఎన్టీపీసీలో కార్మిక వర్గం విజయవంతం చేయాలని ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల య్యునైటెడ్ ఫోరం నాయకులు పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద శుక్రవారం గేట్ మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడు తుందని, ముఖ్యంగా కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ అమలు, 12 గంటల పని విధానం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,26 వేల రూపాయల కనీస వేతనం నిర్ణయించాలని,పిఎఫ్, ఈఎస్ఐపై సీలింగ్ ఎత్తివేయాలని, కనీస పెన్షన్ 9వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎన్టీపీసీ యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో గతంలో చేసుకున్న అగ్రిమెంట్ను ఉల్లంఘించిందని, 2018, 2022 అగ్రిమెంట్లో పొందు పరిచిన ప్రమోషన్ పాలసీని ఇప్పటివరకు అమలు చేయడం లేదని,మెడికల్ టెస్టల పేరుతో కార్మికులను మనోవేదనకు గురి చేస్తుందని, కార్మికులను క్యారెక్టర్ సర్టిఫికెట్ తెస్తేనే గేట్ పాసులు ఇస్తామని చెప్పడం దుర్మార్గమైన చర్యని, వెంటనే యాజమాన్యం ఇలాంటి ఇబ్బందులకు గురి చేసే విధానాల ను మానుకొని,65 సంవత్సరాల వరకు కార్మికులను విధుల్లో కొనసాగించాలని, జూలై 9 దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని,యజమాన్యానికి ఈ సమ్మె ద్వారా గుణపాఠం చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు ఎర్రవెల్లి ముత్యం రావు, నాంసాని శంకర్, చిలుక శంకర్, ఎండి.జమీల్, ఇజ్జగిరి భూమయ్య, ఎ.శ్రీనివాస్, గీట్ల లక్ష్మారెడ్డి, టి.సత్యనారాయణ తదితరులున్నారు.

## యువత వివేకానందుని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్

గోదావరిఖని,ప్రభాతవార్త:



యువత వివేకానందుని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ అన్నారు. జాతీయ యువజన అవార్డు గ్రహిత ఈదునూరి శంకర్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ జ్యోతిభవన్లో స్వామి వివేకానంద వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నేషనల్ ఎసీకమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ పాల్గొని వివేకానందుడు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికలపై భారతీయ తత్వాన్ని చాటిన మహోన్నత ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద అని అన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు దొంతుల శ్రీనివాస్, ఈదునూరి శ్యామ్, ఎలకంటి సుధీర్, వడ్డేపల్లి తిరుపతి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కొణిజేటి రోశయ్య జయంతి

గోదావరిఖని,ప్రభాతవార:



సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రోశయ్య చిత్ర పటానికి ఆర్జీ 1 ఇన్చార్జి ఎస్ఓటూజిఎం ఆంజనేయప్రసాద్ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్రెడ్డి,సి.ఎం.ఒ.ఎ ప్రతినిధి శ్రావణ్ కుమార్,ఎఐటియుసి ప్రతినిధి పద్మ,డివైపిఎం వేణు,సీనియర్ పిఒ హనుమంత రావు,పర్చేస్ అధికారి భీమా,ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి,ఆడిట్ అధికారి మోహన్రావు, ఎస్టేట్ అధికారి సాంబశివరావు తదితరులున్నారు.

## మానకొండూర్ ఎస్సైగా స్వాతి బాధ్యతలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా స్వాతి నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మానకొండూరు సిఐ సంజీవ్ కు ఎస్సై స్వాతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎస్సై గా స్వాతి బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై స్వాతి 2014 సంవత్సరం ఎస్సై గా ఉద్యోగానికి ఎంపికై, కొత్తపెల్లి పోలీస్ స్టేషన్ లో ప్రొఫెషనరి గా పూర్తి చేసుకున్నారు.

## మహోన్నత వ్యక్తుల ఆశయాలు కొనసాగించాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



దేశానికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తుల ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని బిజెపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని పట్టణం బిజెపి కార్యాలయంలో స్వతంత్రం కోసం పోరాడిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇదే కార్యాల యంలో పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమం సందర్భంగా నివాళుల ర్పించారు.అనంతరం పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మంథని పట్టణ బిజెపి అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కౌన్సిల్ నెంబర్ కొండపాక సత్య ప్రకాష్, పెద్దపెల్లి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, నాయకులు రాపర్తి సంతోష్, కమాన్పూర్ మండల్ ఇన్చార్జి చిలువేరు సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, కార్యదర్శి పార్వతీ విష్ణు, పట్టణ కోశాధికారి వొడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మైనారిటీ మోర్చా అధ్యక్షులు షరీపుద్దీన్, నాయకులు ప్రభాకర్, ఈసంపెల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

పెద్దపల్లి,ప్రభాతవార్త:



రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పట్టణ ప్రజలు,దుకాణ యాజమానులను హెచ్చరిం చారు.పెద్దపల్లి పట్టణంలో రోడ్డుపైన చెత్త వేసిన దుకాణ యాజమానికి రూ3 వేల జరిమానాను మున్సిపల్ అధికారులు విధించారు. ఎవరూ చెత్త రోడ్లపై వేయవద్దని,మున్సిపల్ వాహనానికి అందించాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, ప్రదీప్, వార్డ్ ఆఫీసర్ అరవింద్, సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

ధర్మపురి, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ధర్మపురికి చెందిన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వాహకులు శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ధర్మపురిలోని న్యూ హరిజన వాడలో సుమారు 150 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించగా, హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా గోదావరి ఒడ్డునగల సంతోషిమాత గుడి వద్ద ఉంటున్న యాచకులకు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు మామిడాల రవీందర్, సర్జారావు, పప్పుల శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్, జక్కు రవీందర్, ఇందారపు రామకృష్ణ, రాపర్తి నరసయ్య, గట్ల శ్రీనివాస్, కట్ట శ్రీహరి, కొండ వినయ్, అప్పాల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం, రాజారాం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు జైన గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సౌల్ల నరేష్ శుక్రవారం శుక్రవారం టీ షర్టులు, టైలు, బెల్టులు పంపిణీ చేశారు. రాజారం గ్రామానికి చెందిన నరేష్ తమ గ్రామంలో చదువుతున్న పేద విద్యార్థులకు తన వంతు కొంత సహాయం అందించాలని భావించి సుమారు రూ. 80 వేలు విలువ గల టీ షర్టులు, టైలు, బెల్టులు కొనుగోలు చేసి మండల విద్యాధికారిని సీతాలక్ష్మి ్మ చేతుల మీదుగా పంపిణీ చేయించాడు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల చదువుల కోసం సహకారం అందించడం అభినందనీయమని పేర్కొంటూ నరేష్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధు శ్రీకాంత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జిల్లెపల్లి లక్షి ్మ, ధర్మపురి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాజారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని బతికేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పిల్లలకు పోషక పదార్థాలతో కూడిన భోజనాన్ని అందించాలని ఆహార పదార్థాలలో నాణ్యతలోపించకూడదని పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని ఏడు మోటలపల్లి గ్రామంలోని లంబాడీ తాండ లో గల ప్రభుత్వ స్కూల్లో మండల పంచాయతీ అధికారి మహేందర్ సందర్శించి ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శు లు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లపల్లి, చెందోలి సహకార సంఘాల లో సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెందోలి లో ఫాక్స్ చైర్మన్ గందే వేణు మాధవరావు ఆద్వర్యం లో పాలక వర్గ సభ్యులతో కలిసి సహకార సంఘం ఆవరణలో మొక్కల ను నాటారు. అనంతరం గొల్లపల్లి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సహకార సంస్థల పాత్ర మరియు ప్రాధాన్యత విద్యార్థుల కోసం విద్య ప్రోత్సాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘాల ఏర్పాటుతో రైతులకు ఉపయోగాలు సమాజంలో సహకార సంఘాల పాత్ర ఎలా ఉంటుందో విద్యార్థులకు ఫాక్స్ స్టాప్ అసిస్టెంట్ వావిలాల పవన్. వివరించారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి బాలికల పాఠశాలలోని ఏడవ తరగతి పిల్లలకు గ్రీన్ బోర్డు డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో చందోలి సహకార సంఘం అధ్యక్షులు గందే వెంకట మాధవరావు, డైరెక్టర్లు ముస్కు రాంరెడ్డి, నక్క కొమురయ్య, గొల్లపల్లి, చెందోలి ఫాక్స్ సెక్రెటరీలు సుధాకర్, ఎండి ఆఫీజ్ పాషా, స్టాఫ్ అసిస్టెంట్ వావిలాల పవన్ కుమార్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి, నంచర్ల, నందగిరి సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెగడపల్లి మోడల్ స్కూల్లో వన మహోత్సవంలో భాగంగా పెగడపల్లి సహకార సంఘం అధ్యక్షులు ఓరుగంటి రమణారావు మొక్కలు నాట రు. నంచర్ల సహకార సంఘం గోదాం ఆవరణ లో అధ్యక్షు లు మంత్రి వేణుగోపాల్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, సహకార సంఘం సీఈఓలు గోపాల్ రెడ్డి, మధుకర్, రవీందర్ రెడ్డి, నాయకులు కాసెట్టి సత్తయ్య, కోరు కంటి రాజేశ్వరరావు, భోగ లక్షీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హత్య యత్నం కేసులో ముగ్గురు నిందితులకు ఐదు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

పెగడపల్లి, ప్రభాతవార్త:

ఎగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య యత్నం కేసులో జగిత్యాల అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ శుక్రవారం కీలక తీర్పును వెలువరించారు. ఈ కేసులో మొత్తం ముగ్గురు నిందితులు తోట అనిల్, తోట మారుతి, తోట జ్యోతిలకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసు వివరాళ్లోకి వెళ్తే ఆరు సంవత్సరాల క్రితం రాములపల్లి గ్రామానికి చెందిన తోట మహేందర్ తన తల్లి, అన్నయ్య, మేనల్లుడుతో కలిసి కొత్తగా నిర్మిస్తున్న ఇంటి పనులు చేసుకుంటున్నారు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన తోట అనిల్ , తోట మారుతి , తోట జ్యోతిలు వీరందరూ తమ వ్యవసాయ భూముల వివాదాలను దృష్టిలో ఉంచుకుని, శత్రుత్వంతో, కౌబార్, గొడ్డలి వంటి ప్రాణాంతక ఆయుధాలను పట్టుకుని అక్కడికి వచ్చి వారిపై దాడి చేశారు. వారిపై కత్తితో గొడ్డలితో దాడి చేయగా వారికి తీవ్ర గాయాలు కావడంతో తోట మహేందర్ ఫోన్లో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ,పోలీసులు వస్తారనే భయంతో నిందితులు అక్కడి నుండి పారిపోయారు. మాపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తోట మహేందర్ అప్పటి ఎస్సై జీవన్ కు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సాక్షులను విచారించిన జడ్జి నేరస్థులు ఏ1 నుండి ఏ3 వరకు ఉన్న నిందితులకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ. 1500 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని పోలీసులు సూచించారు. ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. మల్లికార్జున్ ,దర్యాప్తు అధికారులు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.జీవన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ కెవి.సాగర్ , సి ఎం ఎస్ కానిస్టేబుల్ త్రివేణ్, కిరణ్ కుమార్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.




## ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మారెడ్డికి డాక్టరేట్

ఎండపల్లి, ప్రభాతవార్త:



ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మారెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ లభించిందిమండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన పందిళ్ళ రాధమ్మ ,నరసింహారెడ్డి దంపతుల కుమారుడు సీనియర్ జర్నలిస్ట్, పరిశోధక విద్యార్థి లక్ష్మారెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం "అడ్వార్టైస్మెంట్స్ ఏ స్టయిలిటిస్టిక్ స్టడీ" పరిశోధన గ్రంథానికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) డిగ్రీ లభించింది. ఈ పరిశోధనను ఆంగ్ల విభాగానికి చెందిన ప్రొఫెసర్ వి. శ్రీనివాస్ (రిటైర్డ్) పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రకటనలు సృజనాత్మక సాహిత్యంలో భాగమని నిరూపించడమే ఈ అధ్యయన ఉద్దేశ్యం అని. ప్రస్తుతం హైదరాబాదులో ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది హిందూ' లో స్పెషల్ కరస్పాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మా రెడ్డికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో దాదాపు ఇరవై ఏళ్ల అనుభవం ఉంది. ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాద్, ఆర్ట్స్ కళాశాల నుంచి 2004లో మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం (ఎంసీజే) పూర్తిచేశారు. అనంతరం నిజాం కళాశాలలో ఎంఏ ఇంగ్లీషు చేసి 2006లో హైదరాబాదులోని ఒక ఇంగ్లీషు పత్రికలో రిపోర్టర్‌గా జర్నలిజం జీవితాన్ని ప్రారంభించారు. ఫోటో జర్నలిజంలో ఆయనకు ప్రత్యేక అభిరుచి వుంది. అయన ఫొటోస్ పలు పత్రికల్లో ప్రచురించబడ్డాయి, బహుమతులు గెలుచుకున్నాయి. లక్ష్మా రెడ్డికి పీహెచ్‌డీ డిగ్రీ లభించినందుకు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మిత్రులు, పలువురు జర్నలిస్టులు , మండలవాసులు అభిమానులు అభినందనలు తెలిపారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో గోరింటాకు సంబరాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థులు చేతులకు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయురాళ్ల



వివరించారు. ఆషాఢమాసం వర్షాకాలం లో ఎక్కువగా వర్షాలు కురవటం వల్ల చర్మవ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని గోరింటాకు పెట్టుకోవటం వల్ల వాటి నుండి రక్షించుకోవచ్చని ప్రధానోపాధ్యాయురాలు అనిత అన్నారు. గోరింటాకు పెట్టుకోవడం భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం. ఇది స్త్రీలు, యువతులు తమ చేతులకు, కాళ్లకు పెట్టుకునే అలంకరణ అన్నారు. ఆషాఢమాసంలో ప్రతీ ఏటా ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాల్లు లలిత, స్వర్ణ కుమారి, లక్ష్మీ, స్మిత విద్యార్థినిలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కాంగ్రెస్ ముత్తారం మండల నాయకులు శుక్రవారం తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కాంగ్రెస్ నాయకులు సంపత్ రావు, గంగుల రాజలింగు, సంపత్, చంద్రమౌళి గౌడ్, చొప్పరి శ్రీకాంత్, కూరాకుల పర్వతాలు తదితరులున్నారు.

# కాంగ్రెస్ సమరభేరిని సామాజిక అన్యాయ సమర భేరిగా మార్చుకోండి

**50 ఏళ్ల పాలనలో ఒక్క బీసీ కైనా ప్రధాని పదవి ఇచ్చారా..**

**ముందుగా 6 గ్యారంటీలను అమలు చేయాలి**

**ప్రజలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే సమాధానం చెప్పాలి.**

**కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.**

ప్రభాతవార్త కోనారావుపేట:



కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక న్యాయ సమరభేరి సభను కాంగ్రెస్ సభ సామాజిక అన్యాయ సమరభేరిగా మార్చుకొని నిర్వహించాలని, 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క బీసీ కైనా ప్రధాన పదవి, మంత్రి పదవి ఇచ్చారా దీనికి ప్రజలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్కే సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఐదు కోట్లతో అభివృద్ధి పనులకు శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి మంత్రి బండి సంజయ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కి మార్చి ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞా విజ్ఞాన పరికరాల ద్వారా ఏర్పాటు చేసిన పరికరాలను తిలకించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఐ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించి తరగతిలో విద్యార్థులతో విద్యాభ్యాసన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ప్రయాణించాలని సూచించారు ప్రభుత్వం ఏకలవ్య గురుకుల పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో సద్వినం చేసుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా క్లిష్టమైన సమస్యల పరిష్కారం లభిస్తుందని నూతన టెక్నాలజీ పై పిల్లలు ఆగన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నిధులతో సోలార్ ప్లాంట్ డిజిటల్ బోర్డులను కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ఏం ఉద్ధరించిందని సామాజిక న్యాయ సమరభేరి సభను నిర్వహిస్తుందని ఆరోపించారు ఈ దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 50 సంవత్సరాలు పాలించిన అప్పటికి ఏ ఒక్కరికైనా బీసీలకు ప్రధానమంత్రి గాని మంత్రుల పదవి గాని ఇచ్చిందా అని ప్రశ్నించారు బడుగు బలహీన వర్గాలు లబ్ధి పొందే విధంగా ఉన్న ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ విషయాన్ని కార్గే ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు శుక్రవారం నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభ పేరు సామాజిక అన్యాయ సమరభేరి అని పేరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 20 వేలకు పైగా గిరిజన జనాభా ఉన్న మండలాల్లో ఏకలవ్య మోడల్ స్కూల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు 728 పాఠశాలలు లక్ష్యం కాగా సుమారు 500 పాఠశాలలను ప్రారంభించి గా 1.5 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు ఏకలవ్య పాఠశాలల వ్యవస్థ ప్రధాన లక్ష్యం సాధ్యే కాకుండా క్రీడా కళ సాంస్కృతిక రంగాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను ఈ పాఠశాలల ద్వారా సిద్ధం చేస్తున్నారని అన్నారు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సిబిఎస్ఇ విధానంతో అత్యున్నతమైన నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని అన్నారు ఏకలవ్య పాఠశాలల పథకాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం సుమారు 25 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని అన్నారు ఈ పాఠశాలల్లో 1,40,000 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని అన్నారు. బిజెపి పాలనలో బీసీలకు న్యాయం చేస్తుందని అన్నారు దళిత వర్గానికి చెందిన రామ్నాథ్ కోవింద్. ఆదివాసి బిడ్డ ఆయన జగపతి మురుమును. మైనార్టీ కి చెందిన అబ్దుల్ కలాం. రాష్ట్ర పత్రిక నియమించింది అని అన్నారు బీసీలకు చెందిన ప్రధానమంత్రి మోడీ దేశాన్ని పరిపాలించే విధంగా బిజెపి నిర్ణయించిందని అన్నారు బీసీలకు చెందిన లక్ష్మణ్ బండి సంజయ్ దత్తాత్రేయులకు అనేక పదులు ఇచ్చిందని అన్నారు. ప్రధానమంత్రి మోడీని చాయ్ వాళ్ళ అంటూ కాంగ్రెస్ పార్టీ హేళన చేసిందని అన్నారు. రాష్ట్రంలో 50శాతం బీసీలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఎంతమందికి మంత్రి పదవి ఇచ్చిందని ప్రశ్నించారు బీసీ నేత పొన్నం ప్రభాకర్ మంత్రి పదవి ఇస్తే బీసీల గొంతు వినిపించారని అన్నారు బీసీలకు ఇస్తే న్యాయం జరిగేదని అన్నారు కాంగ్రెస్ మహిళలకు 2500 ,4000 ఆసరా పెన్షన్లు 4000 నిరుద్యోగ భృతి విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు రైతు భరోసా ఎక్కడ ఇస్తుందో చూపించాలని అన్నారు యూరియా కొరతపై కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు కావాలనే కేంద్ర ప్రభుత్వాన్ని భద్రం చేస్తుందని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుభవమైన మంత్రి అని ఆయనను తప్పు త్రోవ పట్టిస్తున్నారని అన్నారు తెలంగాణకు గత సీజన్లో తొమ్మిది లక్షల మెట్రిక్ టన్ల యూరియా అవసరం ఉంటే కేంద్రం 13 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇచ్చిందని అన్నారు. ఆయన వెంట తహసిల్దార్ విజయలక్ష్మి ఎంపీడీవో శంకర్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ఎస్ యాదవ్ బిజెపి జిల్లా నాయకులు ప్రతాప రామకృష్ణ అల్లాడి రమేష్ రేగుల మల్లికార్జున్ ఎర్రం మహేష్ సురేందర్ రావు. మండల నాయకులు మిరియాల్కర్ బాలాజీ, తిరుపతి గౌడ్ తిరుపతి వెలిశాల రవి , మోత్కు మోహన్ జింక వెంకటి జలంధర్ సాయి గౌడ్, రవీందర్ గౌడ్ పల్లం అన్నపూర్ణ, అంబోజ లక్ష్మీనారాయణ ఆ వురం తిరుపతి, ముష్ణం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిందే

**- మంత్రి సీతక్కపై మర్డర్ కేసు నమోదు చేయాలి**

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

వీణవంక, ప్రభాత వార్త:

పేద ప్రజల కుటుంబాలతో ఆటలు ఆడుకోవడమేనా రేవంత్ సర్కారు లక్ష్యం అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. వీణవంక మండల కేంద్రం లో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ రద్దు చేసిన లబ్ధిదారు మారం లక్ష్మి ఇంటికెళ్ళి పరామర్శించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్లు అన్ని బోగస్ అని, ఇరవై ఏండ్ల కిందట ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు పొందినట్లు, సిమెంట్ బస్తాలు తీసుకుంది అనే కారణంతో ప్రొసిడింగ్ రద్దు చేసినట్లు ముందే ఇల్లు ఇవ్వకుంటే ఉన్న ఇల్లు కూలగొట్టేది కాదు కదా అని, కూలగొట్టినంక వచ్చిన ఇండ్లు రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని, రద్దు చేసిన వారికి తిరిగి ఇండ్లు ఇవ్వాలని, పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో నిర్మించిన ఇండ్లకు ఇప్పటి వరకు బిల్లులు రాలేదని, బిల్లులు త్వరగా మంజూరు చేయాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని



హెచ్చరించారు. పేద దళితులకు దళిత బంధు వచ్చిందని కారణంతో ఇల్లు ఇవ్వడం లేదని, వారికి కూడా ఇల్లు కేటాయించాలని, రేవంత్ సర్కార్ లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎరువుల బస్తాల కోసం చెప్పులు లైన్లో పెట్టి నిలుచుంటున్నారని, మార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ములుగు లో ప్రశ్నించిన యువకుడిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, దెబ్బలకు తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని, యువకుని చావుకు కారణం మంత్రి సీతక్కేనని, సీతక్క పై మర్డర్ కేసు నమోదు చేయాలని అన్నారు. అధికారులు ఎవరూ ఓవరాక్షన్ చేయొద్దని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ, డ్రెయిన్‌లు, వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గోవిందపల్లి కాలువ(6వ వార్డు), రామాలయం పక్కన ఉన్న ఈండౌమెంట్ భూములు (18వ వార్డు) పెద్ద నాలా, లీళిళీశి కాలువ వద్ద (1వ వార్డు), శంకులపల్లి (14వ వార్డు), సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్‌లు, వాగులు, కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడ్‌లో తీసుకోవాలని, మునిసిపల్, నీటిపారుదల, ఈండౌమెంట్ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు. ప్రైవేట్ భూముల యజమానులు తమ భూముల్లోని ముల్ల మొక్కలు, చెట్ల పొదలు తొలగించకపోతే, జరిమానాలు విధించి, ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

## నేరాల నివారణే లక్ష్యంగా పని చేయాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



నేరాల నివారణ లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీ లో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని, పకడ్బందిగా పని చేయాలని, గ్రామాలలో శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్.ఐ అనిల్, ఎస్.ఐ లు శ్రీకాంత్, రాజు, నవీన్, రాజు నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్ర పటానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 50 ఏళ్ల క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉండి వివాద రహితుడిగా పేరు పొందారని అన్నారు. ఎంతో గొప్ప వ్యక్తిత్వం గల నాయకుడని, ఎన్నో పదవులు అధిరోహించారని, ఉత్తమ విలువలతో ఆ పదవులకే వన్నెతెచ్చిన రాజకీయ దురంధరుడు రోశయ్య అని కొనియాడారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో అందరివాడని, ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా రోశయ్య సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, భీమేశ్, సిసి ఆర్‌బి ఇన్స్పెక్టర్ సతీష్, ఎఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్‌లు సందీప్, ఇంద్రసేనా రెడ్డి, సంధ్య, ఆర్ఐలు దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్ తదితరులున్నారు.

## దొడ్డి కొమురయ్య 79 వర్ధంతిని వేడుకలు

.ముస్తాబాద్,(ప్రభాతవార్త)జన్న



సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గొల్ల కురుమ యాదవ సంఘం మండల అధ్యక్షులు రాగం నాగరాజు ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతిని పురస్కరించుకొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నేతలు గొల్ల కురుమ యాదవ సంఘు సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,వివిధ పార్టీల నేతలు సురేందర్ రావు, బాల్ రెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షులు రాగం నాగరాజు, తాడేపు ఎల్లం బైతి నవీన్,కోడె శ్రీనివాస్,యాది మల్లేష్ రాగం కొమురయ్య,కురుమసేన యూత్ అధ్యక్షులు శిల రమేశ్, వివిధ కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిన నాయకులు

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త

హైదరాబాద్ లో జరిగిన కాంగ్రెస్ భారీ భహిరంగ నాయకులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ కార్గే బహిరంగ సభకు విచేస్తున్న దృష్ట్యా గ్రామ స్థాయి అధ్యక్ష,కార్యదర్శులు, మండల స్థాయి నాయకులు తరలి వెళ్లారు.ఇల్లంతకుంట నుండి బెజ్జంకి మండలం గుండ్ల పల్లె వద్ద స్థానిక ఎమ్మెల్యే ను నాయకులు కలిసి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక స్థాయిలో తరలి వెళ్ళడముతో నాయకుల్లో జోష్ పెరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, రమణా రెడ్డి, ఐలయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి,ఆకుల సత్యం, పసుల వెంకట్, తిరుపతి,రాజు,రాజనీకాంత్, మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

గంభీరావుపేట, (ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కొమురయ్య చిత్రపటానికి పలువురు పులమాలలు వేసి నివాళులర్పించారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు మల్లేశం యాదవ్, కోట లింగం యాదవ్, కొండి దేవేందర్ యాదవ్, మామిడ్ల రాజు యాదవ్, మహేష్ యాదవ్, పిల్లి మల్లయ్య యాదవ్, గుడికాడి శ్రీకాంత్ యాదవ్, రమేష్ యాదవ్, గుడికాడి బాలయ్య తో పలువురు పాల్గొన్నారు.

## మండలం నుండి బహిరంగ సభకు వెళ్లిన నాయకులు

వీర్నపల్లి (ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలం నుండి జూలై 4 వ తేది శుక్రవారం రోజు హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నేతలతో జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనంతో నిర్వహించే భారీ బహిరంగ సభకు మండలం నుండి మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,లకావత్ రాములు నాయక్, లెంకల లక్ష్మన్, భూక్య సంతోష్ నాయక్,పెడతానపెల్లి చంద్రమోళి, బానోత్ రాజు నాయక్, భూక్య మదన్, భూక్య సంతోష్ నాయక్,ప్రకాష్, భూక్య సంతోష్, జోగుల కాంతయ్య, లక్కం బాబు, ఇస్తారి,ప్యాట్ల మల్లయ్య, పని శివరామకృష్ణ, నర్సింగం,దార్ల తిరుపతి,మండలంలోని గ్రామ, మండల స్థాయి నాయకులు వెళ్లడం జరిగింది



## పోలీస్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

వీర్నపల్లి (ప్రభాత వార్త:

వీర్నపల్లి మోడల్ స్కూల్ లో స్థానిక ఎస్సై వేముల లక్ష్మన్ శుక్రవారం రోజు ఫోక్సో చట్టం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు సైబర్ క్రైమ్ గురించి, డ్రగ్స్ వాడకం వల్ల విద్యార్థులు వారి జీవితంలో ఎదుర్కొనేటువంటి సమస్యల గురించి వివరించారు అదేవిధంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించవద్దని,డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారు మాత్రమే వాహనాలు నడపాలని,మైనర్లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపకూడదని , హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి వివరించారు మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపారదాని అన్నారు వాహనాలు అతివేగంగా నడపడం త్రిబుల్ రైడింగ్ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్,మోడల్



స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కే అశోక్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చంటి బాబు, ప్రతాప్ కుమార్,సతీష్,లక్ష్మన్,బాలాజీ ,రామచంద్రం, పావని,అలేఖ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన విద్యార్థుల సంఖ్యలబెట్టుకుంటాం

గంభీరావుపేట, (ప్రభాతవార్త

:రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, సంఖ్య పెంపులో రాష్ట్ర ప్రభుత్వము, పాఠశాల విద్యాశాఖ, ఉపాధ్యాయుల, కృషి హర్షనీయమని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని స్థానిక కేజీ టు పీజీ పాఠశాలతో పాటు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం పెరిగిందని దాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ప్రభుత్వం మెడికల్ బిల్లులు క్లియర్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే రకంగా ఇచ్చిన హామీ మేరకు 700 కోట్ల బకాయిల చెల్లింపునకు నెలవారి విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఎంప్లాయిస్ క్యాష్లెస్ వైద్య చికిత్స ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. 2008 డీఎస్సీ ద్వారా నియామకం అయిన కాంట్రాక్టు టీచర్ల వేతనాల మంజూరు, మ్యూచువల్ బదిలీ చెందిన 10 రోజుల వేతనం, 2024 డీఎస్సీ వారికి అక్టోబర్ 10 తేదీ నుండి ఇవ్వాల్సిన వేతనం, ఉపాధ్యాయుల బదిలీ పదోన్నతుల షెడ్యూలు విడుదల



చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కస్తూర్బా పాఠశాలలో ఖాళీలకు సంబంధించి సీనియార్టీ ప్రకారం నియామకాలు చేపట్టాలని డైరెక్టర్ ఆదేశించినందున అంతకు ముందు గానే ఇప్పటికే పని చేస్తున్నా వారికి బదిలీ చేపట్టాలన్నారు. న్యాయపర చిక్కులను పరిష్కరించి ఆదర్శ పాఠశాలల బదిలీ పదోన్నతులు చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురుకులాల సమయసారుని సవరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీఆర్టీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సుంకిషాల ప్రభాకర్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణ ప్రసాద్ గౌడ్, భోయన్న గారి నారాయణ, బాల ఎల్లయ్య, శ్రీనివాస్. నాగరాజు, బాలరాజు, బాలకిషన్, విశ్వనాథుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు శిక్ష శిక్షణా తరగతులు పరిశీలించిన

గంభీరావుపేట, (ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల స్థాయి బి ఎల్ వో లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసిల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక లో కార్యక్రమం ఏర్పాటు చేశారు. మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఓటర్ జాబితా తయారీ, సవరణ, తొలగింపు తదితర వాటిపై శిక్షణ అందించారు. సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు శిక్షణా తరగతులు హాజరై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు సలహాలు వారికి అందించారు. కార్యక్రమంలో ఆర్ఐ సత్యంతో పాటు రెవెన్యూ సిబ్బంది మండల స్థాయి బిఎల్వోలు పాల్గొన్నారు.

## లక్కీడ్రా నిర్వాహకుల అరెస్ట్

మిర్యాలగూడ(ప్రభాతవార్త

: పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆర్ కే ఎంటర్ప్రైస్సెస్ పేరుతో మల్టీ లెవల్ సంస్థను స్థాపించి సుమారు రెండు కోట్లు కొల్లగొట్టిన ముగ్గురు నిందితులను శుక్రవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లక్కీ డ్రా పేరుతో కోట్లు కొల్లగొట్టిన తీరును మిర్యాలగూడ వన్ టౌన్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియా కి వెల్లడించారు. అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కొమ్ము రమేష్, కొమ్ము కోటేశ్వర రావు, దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన బచ్చలకూరి శ్రీను లు ముగ్గురు కలిసి ఆర్ కే ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఓ మల్టీ లెవల్ మార్కెటింగ్ సంస్థ ను స్థాపించారు. నెలకు వెయ్యి చొప్పున 15నెలలు చెల్లిస్తే అంత విలువైన వస్తువు తో పాటు లక్కీ డ్రా పేరుతో మిర్యాలగూడ పట్టణ పరిసరాల గ్రామాల ప్రజల నుంచి 2143 ఆధ్వర్యంలో కేసును చేధించిన సీఐ మోతీరామ్, ఎస్.ఐ. సైదిరెడ్డి, కానిస్టేబుల్లు శ్రీను, నర్సింహా, సైదులు, వీరబాబు, తమీజుద్దీన్, ప్రసాద్ లను ఎస్పీ అభినందించారు.

## సంప్రదాయ బద్ధంగా మొహరం వేడుకలు

త్రిపురారం.(ప్రభాతవార్త:

మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో మొహరం( పీర్ల పండుగ) వేడుకలు సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల,మతాలకు అతీతంగా గ్రామంలో పీ ర్ల ను సంప్రదాయపద్ధంగా, ఆకర్షణీ యంగా అలంకరించి గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. పీ ర్లను సందర్శించుకుని పలువురు మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలంటూ భక్తులు వేడుకున్నారు.పండుగ సందర్భంగా గ్రామాల్లో గుం డాలని ఏర్పాటుచేసి వాటి చుట్టూ పీ ర్లను ఊరేగించారు. అనంతరం యువకులు, లయబద్ధంగా అలావ్ వుతొ క్కారు.

## ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు.

మిర్యాలగూడ. జూలై 4 (ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్ గా విశేష సేవలు అందించిన కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక వాసవి భవన్ లో మిర్యాలగూడ మున్సిపల్ తాజా మాజీచైర్మన్ తిరునగర్ భార్గవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోశయ్య జయంతి వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వ క్తలు ఆర్థిక నిపుణుడిగా, రాజనీతిజ్ఞుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశేష సేవలు అందించిన ఆయన ఆర్యవైశ్యులకు స్ఫూర్తిదాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు గుండా నాగరాజు, సంఘం జిల్లా కోశాధికారి జయిని రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి పాండురంగయ్య, ఆయిల్ శ్రీనివాస్. మాజీ ఏఎంసి డైరెక్టర్ గందె రాము తదితరులున్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్**

ప్రభాతవార్త కొనరావుపేట:



జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల కు 5 కోట్ల 14 లక్షల రూపాయలతో చేపట్టిన అదనపు మౌలిక వసతుల నిర్మాణం పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. కేంద్ర మంత్రి వర్యులకు విద్యార్థులు మార్చి ఫాస్ట్ , సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన వైజ్ఞ విజ్ఞాన పరికరాలు ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనకు తిలకించి వాటి వివరాలను ఆరా తీశారు. అనంతరం ఏఐ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించి తరగతి లో విద్యార్థులతో విద్యాభ్యాసన గురించి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఏకలవ్య పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5 కోట్ల 14 లక్షల రూపాయలతో స్టాఫ్ క్వాటర్స్, కాంపౌండ్ వాల్, అంతర్గత సీసీ రోడ్లు, లైటింగ్, బాలురు బాలికల వార్డెన్ గృహం నిర్మించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని కేంద్ర మంత్రి సూచించారు. ప్రభుత్వం ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్లో అందిస్తున్న సౌకర్యాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా క్లిష్టమైన సమస్యల పరిష్కారం లభిస్తుందని, నూతన టెక్నాలజీ పిల్లలు అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి మంచి దేశ పౌరులు తయారు కావాలని అన్నారు. భారత దేశము ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మనమంతా కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయలక్ష్మి ౖ, ఎంపీడీవో శంకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఆర్.ఎస్. యాదవ్, ఉపాధ్యాయులు ,ప్రజా ప్రతినిధులు , విద్యార్థులు , ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే డ్యూటీ సర్టిఫికెట్స్ కోసం వినతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ ఆర్థిక కుల గణన సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంబంధించిన డ్యూటీ సర్టిఫికెట్లను ఇప్పించాలని మెట్పల్లి ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి కి శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు గన్నారపు నరసింహ చారి,ప్రధాన కార్యదర్శి చిటికేసి మహేష్ కుమార్, జిల్లా కార్యదర్శులు సొప్పరి శ్రీనివాస్,మేకల మనోజ్,శ్రీరామ్ ప్రవీణ్,గోనెల ప్రసాద్,జక్క కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సూచనలు పాటించాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



మొహర్రం పండుగ సందర్భంగా కొడిమ్యాల మండలంలో పులి వేషాలు వేసే వారు స్థానిక పోలీస్ స్టేషన్ నందు పూర్తి వివరాలు సమర్పించాలని ఎస్సై సందీప్ సూచించారు. మండల కేంద్రంలో ఎవరైతే పెద్దపులి వేషం వేస్తున్నారో వారి పూర్తి వివరాలు పోలీస్ స్టేషన్ నందు తెలియజేయాలని, పోలీసులు ఇచ్చే సూచనలు పాటించాలని అన్నారు. ఏ రోజైతే పెద్దపులి వేషం వేయాలనుకుంటున్నారో ముందే తెలియజేయాలని వారికి తగిన భద్రత కల్పిస్తామని ఎస్ఐ తెలిపారు. వివరాలు నమోదు చేయని వారిపై జరిగే సంఘటనల రీత్యా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

## జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జిల్లా గ్రంథాలయ డైరెక్టర్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ నాగభూషణం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సమక్షంలో శుక్రవారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జువ్వాడి నర్సింగరావు పుట్టినరోజు సందర్భంగా పార్టీలో చేరడం సంతోషంగా ఉందని నాగభూషణం తెలిపారు. ఈకార్యక్రమంలోమల్లాపూర్ మాజీ జెడ్పిటీసీ ఎలాల జలపతి రెడ్డి, రాష్ట్ర పద్మశాలి సంఘము ఉపాధ్యక్షులు కేసుల సురేందర్, నాయకులు మర్రి సహదేవ్, పిప్పర రాజేష్, తుమ్మనపెళ్ళి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు నాణ్యతమైన తునికాకు సరఫరా చేయాలి

- నెల అంతా చేతినిండా పని కల్పించాలి
- బీడీ శివాజీ హెడ్ ఆఫీసు వద్ద కార్మికుల ధర్నా

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

శివాజీ బీడీ కంపెనీ లో పనిచేస్తున్న బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలని, చేతి నిండా పని ఉండేలా చూడాలనే తదితర డిమాండ్లతో మండలం లోని వెల్లుల్ల శివారులో గల శివాజీ బీడీ హెడ్ ఆఫీసు వద్ద శివాజీ బీడీ కార్మికులు శుక్రవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా బీడీ కార్మికులు మాట్లాడుతూ..పిఎఫ్ ఉన్న బీడీ కార్మికులందరికీ రూ.4000 లు జీవన భృతి ఇవ్వాలని, ప్రతి నెల బీడీలు చేసేలా చేతినిండా పని ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి మోలానా లు మాట్లాడుతూ..ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెట్పల్లి మండలం లోని వెల్లుల్ల సెంటర్లోని శివాజీ బీడీ కార్మికులకు సరఫరా చేసే నాసరికం తునికాకు వాపసు తీసుకొని ,నాణ్యతమైన తునికాకు సప్లై చేసి నెలకు సరిపడా ముడి సరుకు ఇచ్చి చేతినిండా పని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెల్లుల్ల గ్రామ శివారులో గల రాజ్ కమల్ (శివాజీ బీడీ )బీడీ సెంటర్ పరిధిలో 32 బ్రాంచ్ లు గలవని, ప్రధానంగా వెల్లుల్ల, జగ్గసాగార్, విట్టంపేట, ముత్యంపేట, బండలింగాపూర్, ఆత్మకూర్ గ్రామాల నుండి 1500 మంది మహిళా బీడీ కార్మికులు వాహనాల ద్వారా ఉదయం తరలివచ్చి శివాజీ బీడీ సెంటర్ ముందు ధర్నా రాస్తారోకో చేసి మేనేజర్ ను నిలదీశారు. అనంతరం బీడీ కార్మికులు మాట్లాడుతూ..గత కొన్ని నెలలుగా బీడీ ఫ్యాక్టరీ నుండి నాసరికం ( థర్డ్ పార్టీ)ముక్కుడు, దొడ్డు ,నలుపు తదితర రకాలుగా నిలువ ఉన్న ఆకు బీడీ కార్మికులకు అంటగట్టడంతో,1000 బీడీలకు ఇలాంటి ఆకు ఇస్తే 500 బీడి లకే సరిపోతుందని, మిగతాది కొనుగోలు చేసి తొట్టి నింపుతూ తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాసరికం తునికాకు సరఫరా నిలిపి వేయాలని, నిల్వ ఉన్న చెడిపోయిన ఆకును కటింగ్ చేసి కత్తిరించి ఇవ్వాలని, లేదా 300 గ్రాముల వరకి పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే చట్ట ప్రకారం నెలలో 26 రోజులు పని కల్పించాలని లేనిపక్షంలో, రోజు 1000 బీడిలకు నష్టపరిహారంగా కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 2014 కటాఫ్ తేదీ ఎత్తివేసి పిఎఫ్ ఉన్న ప్రతి బీడీ కార్మికులకు 2000 నుండి 4000 రూపాయల జీవన భృతి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ నుండి పదవి విరమణ పొందిన బీడీ కార్మికులకు 1000 రూపాయల నుండి5000 రూపాయలకు కనీస పెన్షన్ పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఈనెల 9న జాతీయ సమ్మెలో బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెరపాలని కోరారు. మేనేజర్ మాట్లాడుతూ..బీడీ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి వెంటనే తెలిపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .అనంతరం బీడీ కార్మికులు నిరసన ధర్నాను విరమించారు. ఈకార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నేతలు ఎండి ఉస్మాన్, రాజన్న, లత, తదితరులు పాల్గొన్నారు.




## సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటం అభినందనీయం

**సంక్షేమ శాఖల మంత్రి సతీమణి కాంతాకుమారి**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలలో సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటం అభినందనీయమని సంక్షేమ శాఖల మంత్రి సతీమతి కాంతాకుమారి అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన గోరింటాకు సంబరాల లో ముఖ్య అతిథిగా కాంతాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేసి, మొక్కలు నాటారు. నోట్ బుక్స్ పంపిణీ చేసి గోరింటాకు సంబరాలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సన్నబియ్యంతో నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తల్లిదండ్రులు ప్రభుత్వం పాఠశాలలకు ఎంతో విశ్వాసంతో విద్యార్థులను పంపిస్తున్నారని, విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయి ఎదగాలన్నారు. ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ అని ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చర్మవ్యాధులనుండి కాపాడుతున్నారు సంస్కృతి సంప్రదాయా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. విద్యార్థులు పాఠశాలకు పూర్తి స్థాయిలో హాజరయ్యేలా చూడాలని ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సనుగులలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

చందుర్తి జూలై:4 ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు శుక్రవారం ఆర్ బిఎస్ కే ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయరాణి ఆధ్వర్యంలో విద్యార్థుల ఎత్తు పొడువు హృదయ స్పందనలను పరిశీలించారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలు పరిశుభ్రతను పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, ఫార్మసిస్ట్ సంధ్యారాణి, ఏఎన్ఎం దివ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య**

చందుర్తి జూలై : 4 ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య అన్నారు. ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధకు పంచాయతీ కార్మికులు శుక్రవారం సమ్మె నోటీసును అందజేశారు. సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. జీవో నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600/లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500 లు చెల్లించాలన్నారుకారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ న్లు కల్పించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని. 60 సంవత్సరాలు పైబడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇచ్చి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించి, పంచాయతీ సిబ్బందికి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పంచాయితీ సిబ్బంది అందరిని రెగ్యులర్ చేయాలన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు వజ్రవ్వ, లచ్చవ్వ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణం లోని ఆయన విగ్రహానికి జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ స్మార్ట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, , బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ పై పులి సవారీ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పులి ఆ మజాకా సెల్ ఫోన్ మాట్లాడుతూ సైకిల్ పై ప్రయాణం జగిత్యాల పట్టణంలో మొహర్రం సంద ర్భంగా పులి వేశదారుడు సైకిల్ పై సెల్ ఫోన్ మాట్లాడుతూ తిరుగుతూ చూపరులను ఆకట్టుకుంది. సింహంతో ఆట సైకిల్ పై వేట అని పలువురు అను కుంటున్నారు.

## చలో ఎల్బీ స్టేడియం కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్న ఎల్బీ స్టేడియం లో జరిగే మహాసభకు జగిత్యాల నియోజకవర్గ గ్రామ,వార్డు స్థాయి నాయకులతో కలిసి ఆర్ టి సి బస్ లో బయలు దేరిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ శాసన సభ్యులు ఆర్ టి సి బస్ లో గ్రామ వార్డు స్థాయి సభ్యులతో కలిసి ప్రయాణం తో ఉత్సా హం గా హైదరాబాద్ ఎల్బి స్టేడియం వైపు బస్సుల్లో తరలిన పార్టీ శ్రేణులు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారము దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమమును 2025 జూలై 4 వ తేదీ శుక్రవారము రోజున జగిత్యాల్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కాంప్లెక్స్ నందు ఉదయం 11.00 గంటలకు వర్ధంతి కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యకరమములో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి. బి ఎస్ లత జిల్లా బిసి అభివృద్ధిశాఖ అధికారి సునీత కార్యాలయ సిబ్బంది జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రీ కె.రాజ్ కుమార్ జిల్లా మైనారిటీ అధికారి ఆర్.ఎస్ చిత్రు వివిధ జిల్లా అధికారులు ఎ ఓ హాకీమ్ జిల్లా కుర్మ కుల సంఘ ప్రతినిధులు బిసి రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా వాసి దీప్తి రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా తక్కల్లపల్లి గ్రామానికి చెందిన ముదిగంటి దీప్తి రెడ్డి కి ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్రంలో పీహెచ్డీ డిగ్రీ చేశారు దీప్తి ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఇష్యూస్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలపై ప్రొఫెసర్ జె. వివేకవర్ధన్ లైబ్రేరియన్ ఆచార్య జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీహెచ్డీ డిగ్రీ పూర్తి చేసి వీరి సిద్ధాంతములో రూపొందించిన మోడల్ కేవలం ఇంజనీరింగ్ కళాశాల సెక్యూరిటీ ఇష్యూలే కాకుండా అకాడమిక్ స్పెషల్ మరియు పబ్లిక్ లైబ్రరీలకు కూడా అన్వయించుకోవచ్చునని దీప్తి రెడ్డి తెలిపారు ప్రస్తుతము మహాత్మ జ్యోతిబాయ్ పూలే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఉమెన్స్ పెద్దపల్లి జిల్లాలో లైబ్రేరియన్ గా విధులు నిర్వర్తిస్తున్న దీప్తి కి పీహెచ్డీలో డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంలో తమ మిత్రులు సన్నిహి తులు తోటి ఉద్యోగులు మరియు శ్రీమతి అంజలి కుమారి ఆర్ సి ఓ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జ్యోతిబాయ్ పూలే ప్రభుత్వ గురుకుల ఎడ్యుకేష నల్ సొసైటీ శ్రీమతి మణిదీప్తి డి సి ఓ పెద్దపల్లి జిల్లా వనజ ప్రిన్సిపాల్ జ్యోతిబాయ్ పూలే ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ కళాశాల పెద్దపెల్లి తదితరులు అభినందించారు.

## వ్యాయామ ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్‌లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పర్ఫామెన్స్ ఆఫ్ ఎలైట్ ఖోఖో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా రవీందర్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుబోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓటరు నమోదును సమర్థవంతంగా నిర్వహించండి

-- ఆర్డిఓ

వీణవంక, ప్రభాత వార్త:



బూత్ స్థాయి అధికారులు ఓటరు నమోదు ను సమర్థవంతంగా నిర్వహిం చాలని హుజురాబాద్ రెవె న్యూ డివిజనల్ అధికారి రమేష్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్ర ములో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓటరు నమోదు, చేర్పులు, మార్పులపై బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్ల కు ఒక్క రోజు శిక్షణ శిబిరం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా ఆర్డీఓ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు కు అర్హులైన వారిని నమోదు చేయాలని, మరణించిన వారినీ ఓటరు జాబితా నుండి తొలగించాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారికి ఫారం 8 ద్వారా నమోదు చేయాలన్నారు. దీనిపై బూత్ స్థాయి అధికారులకు ఇబ్బందులు తలెత్తే సూపర్ వైజర్ల తో సలహాలు తీసుకోవాలని వివరించారు. ఈ శిబిరంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్ తో రెవెన్యూ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు, కారోబార్లు పాల్గొన్నారు.

## మానకొండూర్ ఎస్సైగా స్వాతి బాధ్యతలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా స్వాతి నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మానకొండూరు సిఐ సంజీవ్ కు ఎస్సై స్వాతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎస్సై గా స్వాతి బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై స్వాతి 2014 సంవత్సరం ఎస్సై గా ఉద్యోగానికి ఎంపికై, కొత్తపెల్లి పోలీస్ స్టేషన్ లో ప్రొబేషనరి గా పూర్తి చేసుకున్నారు. మానకొండూర్ కు పోలీస్ స్టేషన్ కు తొలి పోస్టింగ్ పై ఇక్కడకు వచ్చారు.

## మండల కారోబార్‌ల సంఘం అధ్యక్షుడిగా మహేష్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల నూతన కారోబారుల మండల కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్షునిగా బేతిగల్ గ్రామానికి చెందిన పల్లెర్ల మహేష్, ఉపాధ్యక్షుడిగా వంత డుపుల రవి, గౌరవ అధ్యక్షుడు పాపా, ప్రధాన కార్యదర్శి గా మిడిదొడ్డి శ్రీనివాస్, మిగతా వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికోబడ్డారని నూతన అధ్యక్షుడు మహేష్ తెలిపారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 సందర్భంగా విద్యార్థులకు అవగాహన

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ 4వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సహకార వ్యవస్థ పరిచయం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సహకార సంవత్సరం2025 అవగాహన కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార వ్యవస్థ గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హేమలత, ఆఫీసర్ ప్రసన్న, సింగిల్ విండో డైరెక్టర్ లింగయ్య, సీఈవో రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ పోతే సిఈఐఆర్ పోర్టల్ లో అప్‌లోడ్ చేయించుకోవాలి

-- జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఎవరైనా తన మొబైల్ ఫోన్ పోయినప్పుడు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో అప్‌లోడ్ చేయించుకోవాలని జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ అన్నారు.శుక్రవారం జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి కవిత భర్త శ్రీనివాస్ అనే వారి మొబైల్ ఫోన్ నెల రోజుల క్రితం జమ్మికుంటలో తన సామ్సంగ్ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ నీ సంప్రదించగా సిఐ రామకృష్ణ గౌడ్ వారి యొక్క ఫోన్ ఐఎంఈఐ నంబర్ తో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ని పట్టుకొని బాధితులకి అందజేశారు. ఎవరైనా తన మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్నప్పుడు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో అప్ లోడ్ చేపించుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ సూచించారు.